RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 28 సెప్టెంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:101

# భారీ వర్షాలకు మూసీ ఉగ్రరూపం

## చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, ముసారాంబాగ్, లకు ముంచెత్తిన వరద

### మూసీ వరద బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా

హైదరాబాద్, సెప్టెంబర్ 27 భారీ వర్షాలకు మూసీనది ఉగ్రరూపం దాల్చింది. దీంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. చాదర్‌ఘాట్, ముసారాంబాగ్, పురానాపూల్, ఎంజీబీఎస్ తదితర ప్రాంతాలను వరద ఒక్కసారిగా ముంచెత్తింది. హైడ్రా, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అధికార యంత్రాంగం డ్రోన్ల ద్వారా ఆహారం, మంచినీరు అందిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యటించారు. మలక్‌పేటలోని మూసానగర్‌లో ఇళ్లను వరద చుట్టుముట్టింది. మూసీ ప్రవాహంలో చిక్కుకున్న వారికి అధికారులు సాయం అందిస్తూ, ముంపు ప్రాంతాల్లోని వారికి డ్రోన్ ద్వారా ఆహారం పంపిణీ చేస్తున్నారు. మలక్‌పేట పరిధిలో బాధితులకు డ్రోన్ ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నారు. ఇళ్ల పైకి చేరి సాయం కోసం చూస్తున్న వారికి డ్రోన్?తో ఆహారం అందించారు.

హైదరాబాద్?లోని వరద ప్రభావిత ప్రాంతాల బాధితులు - డ్రోన్ల ద్వారా ఆహారం, మంచినీటి సరఫరా

వరద సహాయక చర్యలపై సమీక్ష : హైదరాబాద్‌లో వరద సహాయక చర్యలపై ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్? సమీక్షించారు. పునరావాస చర్యలపై వివరాలను అధికారులు మంత్రికి తెలిపారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ పునరావాస కేంద్రాల్లో 4,500 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు మలక్‌పేట్ మూసానగర్ కమ్యూనిటీ హాల్‌లో 150 మందికి వసతి ఏర్పాటు చేసినట్లు వివరించారు. దుర్గానగర్, అంబేద్కర్‌నగర్ నుంచి 45 కుటుంబాలు తరలించి మూసారాంబాగ్ జడ్పీహెచ్ఎస్‌లో వసతి కల్పించారు.

గోల్నాక పరిధిలోని కృష్ణానగర్‌లో 32 మందిని కమ్యూనిటీ హాల్‌కు, భూలక్ష్మీఆలయం ప్రాంతం నుంచి 55 మందిని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌కు అధికారులు తరలించారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు ఆహారం పంపిణీ చేస్తున్నట్లు అధికారుల వెల్లడించారు.వంతెనపై రాకపోకలు నిలిపివేత : హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద మూసీనది ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. చాదర్‌ఘాట్ చిన్న వంతెనపై 6 అడుగుల మేర వరద ప్రవాహం ప్రమాదకరంగా ఉంది. దీంతో అధికారులు చాదర్‌ఘాట్ చిన్న వంతెనపై రాకపోకలు నిలిపివేశారు. కోఠి, నాంపల్లి మార్గాలకు ఒక వంతెన పైనుంచే రాకపోకలు సాగుతున్నాయి. దీంతో ఆ వంతెనపై రద్దీ పెరిగింది. చాదర్‌ఘాట్ వద్ద మూసీ పక్కన ఉన్న కాలనీల్లోకి వరదనీరు చేరింది. చాదర్‌ఘాట్ చిన్న వంతెన పరిసరాల్లోని ఇళ్లల్లోకి వరదనీరు చేరడంతో లోతట్టు కాలనీ వాసులను అధికారులు ఖాళీ చేయించారు.అంబర్?పేట-దిల్?సుఖ్?నగర్? మధ్యలోని మూసారాంబాగ్ వద్ద ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తుంది. వంతెన పైనుంచి వరదనీరు వెళుతుంది. మూసారాంబాగ్ పాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవాహం ఉంది. నిర్మాణంలో ఉన్న కొత్త వంతెనను కూడా తాకుతూ వరద ప్రవహిస్తుంది. నిర్మాణంలో ఉన్న కొత్త వంతెన సామగ్రి వరద నీటిలో కొట్టుకుపోయింది. స్లాబ్



కోసం ఏర్పాటు చేసిన సామగ్రి అని అక్కడి వారు చెబుతున్నారు. అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి మూసివేశారు.మూసీ ఈసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నార్సింగి, హిమాయత్‌సాగర్ వద్ద సర్వీస్ రోడ్ పూర్తిగా మూసివేశారు. మంచిరేవుల-నార్సింగికి వెళ్లే సర్వీస్ రోడ్‌లో ప్రయాణికులకు వెళ్లకుండా రహదారిని మూసివేశారు.

### తెలంగాణ రాష్ట్రంలో ఐఏఎస్ ,ఐపీఎస్ అధికారుల బదిలీలు:

## ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు






హైదరాబాద్, సెప్టెంబర్ 27 రాష్ట్రంలో పాలనపరమైన వ్యవహారాలు శాంతిభద్రతలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరుగురు ఐఏఎస్ అధికారులు, 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఇప్పటి వరకు ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్ నియమితులయ్యారు. అదేవిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్ కుమార్, హెూంశాఖ సెక్రటరీగా సీవీ ఆనంద్, సెంటర్ ఫర్ గుడ్‌గవర్నెన్స్ డీజీగా రవిగుప్తా, ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శిగా సురేంద్ర మోహన్, జీఏడీ పొలిటికల్ సెక్రటరీగా రిజ్వీకి బాధ్యతలు కట్టబెట్టారు.ఇక రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా హరిత, స్పెషల్ సెక్రటరీగా సందీప్ కుమార్ ఝా, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా శిఖా గోయల్, ఏసీబీ డీజీగా చారుసిన్హాకు అదునపు బాధ్యతలు ఇచ్చారు. అదేవిధంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతి లక్రాకు అడిషనల్ చార్జ్ కట్టబెట్టారు. మల్టీజోన్-2 ఐజీగా డీఎస్ చౌహాన్, గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్, పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్‌లను నియమించారు. హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ అడిషనల్ శాంతిభద్రతలను సీపీగా తసఫీర్ ఇక్బాల్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, సిద్దిపేట సీపీగా విజయ్ కుమార్, నారాయణ పేట్ ఎస్పీగా వినీత్ బదిలీ అయ్యారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, రాజేంద్ర నగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీసీగా రీతిరాజ్, ఎస్బీ నగర్ డీసీపీగా అనురాధ ట్రాన్స్‌ఫర్ అయ్యారు."

## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి : హైకోర్టు



హైదరాబాస్ద్ సెప్టెంబర్ 27 బీచట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారించింది. రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేసిన మాధవరెడ్డి.. బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 42శాతానికి పెంచారని ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60శాతం దాటిందని.. రాజ్యాంగంలో 50శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల జీవోను గెజిట్ చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రశ్నకు స్పష్టమైన సమాధానాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది ఇవ్వలేదు. దాంతో గెజిట్ చేయకముందే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించిన కోర్టు ప్రశ్నించింది. బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మాత్రమే ఉండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు.

## ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన (PMDDKY) పథకంలో తెలంగాణ నుండి 4 జిల్లాలకు చోటు

### నారాయణపేట, గద్వాల, జనగామ మరియు నాగర్ కర్నూల్ జిల్లాలను PMDDKY జాబితాలో చేరుస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కేంద్రం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల

తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట, గద్వాల, జనగామ మరియు నాగర్ కర్నూల్ జిల్లాలను PMDDKY పథకంలో చేరుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తెలిపారు. ఇటీవల ఢీల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారిని కలిసి, తాజాగా ప్రారంభమైన లిప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన (%ూవీణణఖ%)లిలో తెలంగాణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని మంత్రిగారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజతలు తెలియజేశారు.

ఉత్పాదకత పెంపు, పంటల మార్పిడి, నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచేవిధంగా ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఒక చారిత్రాత్మక మార్పు తెచ్చే పథకం అని మంత్రిగారు పేర్కొన్నారు. రాష్ట్రం నుండి ఎంపిక కాబడిన 4 జిల్లాలకు రూ.960 కోట్ల వార్షిక వ్యయంతో, ఆరు సంవత్సరాలపాటు అమలు చేయబోతున్న ఈ యోజన 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ ఉత్పాదకత చూపుతున్న జిల్లాలలోని రైతులకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని మంత్రిగారు ఆశాభావం వ్యక్తం చేశారు.

వర్షాధార పద్ధతులపై అధికంగా ఆధారపడిన, తక్కువ ఉత్పాదకత కలిగిన జిల్లాలను ఈ పథకంలో చేర్చడం వలన తెలంగాణ రైతుల సంక్షేమమే కాకుండా దేశవ్యాప్తంగా ఆహార భద్రత, ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడుతుందని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం తన రాష్ట్ర పథకాలతో పాటు ఈ పథకాన్ని పూర్తిగా అనుసంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ యూనివర్శిటీలు భాగస్వామ్యంతో జిల్లా స్థాయిలో పటిష్టమైన ప్రణాళికలను సిద్ధం చేస్తామని, అలాగే డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు హామీ ఇచ్చారు.



ప్రజాబలం

28 సెప్టెంబర్ 2025 ఆదివారం

# కూలుతున్న హిమాలయాలు

కొండచరియలు విరిగిపడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుని చర్యలు కావని శాస్త్ర విజ్ఞానం మనకి చెబుతూనే ఉంది. దీనికి కారణం పర్యావరణ విధ్వంసం, కార్పొరేట్ దురాశ, రాజకీయ నిర్లక్ష్యమే! హిమాలయాలు ప్రమాదంలో ఉన్నాయి. ఇటీవలి ఘటనలు పంజాబ్‌లో వరదలు, జమ్ముకాశ్మీర్‌లో హఠాత్తుగా కురిసిన కుండపోత వానలు ఉత్తరాఖండ్‌లో బురదమేట వేయడంతో గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకు పోవడం, ఒకప్పుడు తాత్కాలిక ప్రకృతి వైపరీత్యాలుగా పరిగణించబడేవి. కాని, నేడు నిరంతర పరిణామాలైపోయాయి. ఒక్కరాత్రి కురిసిన కుండపోత వాన శతాబ్దాల మానవ నివాసాల్ని తుడిచిపెట్టేయడం ఒక భయానక, సాధారణ ఘటనగా మారిపోయింది. ఇదంతా ఒక క్రూరమైన పరిస్థితికి దారితీస్తుంది. ముందు మీడియా వాలిపోతుంది. జరిగిన దుర్ఘటనను, దాని ఫొటోలను, అక్కడి బీభత్సాన్ని ప్రపంచానికి వెదజల్లుతుంది. రాజకీయ నాయకులు సంతాప సందేశాల్ని వెళ్లగక్కుతారు. ”వీరోచిత”మైన తాత్కాలిక ఉపశమన చర్యలు ప్రకటిస్తారు. కెమేరాలు అవతలికి పోగానే చేసిన వాగ్దానాలు గాల్లో కలిసిపోతాయి. మరో ఉపద్రవం వచ్చేంతవరకు చెవులు చిల్లులు పడేంత నిశ్శబ్దం అలుము కుంటుంది. పొంచి వున్న అసలు జబ్బును కాక రోగ లక్షణాలకు గోశాయి చిట్కాలు వేయటం మన పాలకులకు అలవాటైపోయిన విద్య. ఇటీవలి దుర్ఘటన ఒక సంక్షోభం. అది అర్థం కావాలంటే పైపైన చూస్తే చాలదు. లోతుల్లో కెళ్లి పరిశీలించాలి. పాలకులు చెప్పే అభివృద్ధి నమూనా ఎంతటి బోలైందో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు ఏమి చెప్తున్నారో వినాలి. ఉత్తరాఖండ్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పి.సతి ”ప్రస్తుత ప్రమాదకర వర్షాలకు కారణం ఒక అరుదైన ప్రమాదకర వాతావరణ మార్పుల 'కాక్ టెయిల్' అంటారు” ఉత్తర భారతదేశంలో వర్షాలు ఏడాదిలో రెండు పద్ధతుల్లో పడతాయట. ఒకటి నైరుతి రుతుపవనాలు. రెండు పశ్చిమానున్న కల్లోల పరిస్థితివల్ల. రెండవది చలికాలంలో రాగా, మొదటిది ఎండాకాలంలో వస్తుంది. ఏమైనా, కొన్ని సందర్భాల్లో నైరుతీ వర్ష రుతువు జూన్ నుండీ సెప్టెంబరు మధ్య ఎండాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో చురుగ్గా ఉంటోంది. పడమటి కల్లోల పరిస్థితులు కూడా ఇదే సమయంలో అదనంగా, అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన పరిస్థితులు విపరీతమైన తేమతో కలిసి హిమాలయాలవైపు కదుల్తాయి. ఇది మూడురకాల తేమ సంగమించే పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయి. ఇది పశ్చిమ హిమాలయాల్లోనూ, ఒకింత మధ్య హిమా లయాల్లోనూ విపరీత వర్షపాతానికి కారణమవుతున్నది. ఇది వారం దాకా కొనసాగుతోంది. 2013లో కేదార్‌నాథ్‌లో వచ్చిన వరదల ఉపద్రవానికి కారణమైంది. నేటి పరిస్థితికీ అదే కారణం. అల్పపీడన ద్రోణి ఉత్తరాఖాండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకరించి ఉండింది. దీనివల్ల తూర్పునున్న కాళీనది నుండి సట్లెజ్ వరకు 16, 17 నదులకు ఏకకాలంలో వరదలొచ్చాయి. ఇటీవలి వరకు ఈ అల్పపీడన ద్రోణి పశ్చిమ హిమాలయాలపై నుంది. కాశ్మీర్ నుండి ఉత్తరాఖాండ్ వరకు ప్రతి నది ప్రమాద సూచికకు దగ్గరిగా లేదా దాటి ప్రవహిస్తున్నాయి. ఈ కాలంలో మైదాన ప్రాంతంలో విస్తృతంగా వరదలొస్తున్నాయి. ఈ వరదలకు కారణం పర్యావరణ మార్పులేననేది స్పష్టం. పైగా వర్షాకాలంలో పూర్తి మార్పులు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితి గతంలో అరుదుగా చూసేవారం. నేడు హిమాలయ పర్యావరణ వ్యవస్థ పెళుసు(ఫ్రైజైల్)గా తయారైంది. వాతావరణ పరిస్థితులు భారీవానలకు కారణమైతే, మానవ చేష్టలు ఈ వాతావరణ మార్పులను మానవ కారక మహావిపత్తుగా మార్చాయి. ఇది ప్రకృతి కారక సంక్షోభంకాదు. ఇది ప్రాధాన్యతల వల్ల ఏర్పడిన సంక్షోభం. మనం ఎలా అభివృద్ధి చెందాలో, ఎవరికోసం అభివృద్ధి చెందాలో నియంత్రించకపోతే మన నిర్లక్ష్యాన్ని హిమాలయాలు గుర్తుచేస్తూనే ఉంటాయి. హిమాలయాల వయసు తక్కువ. భూమి పలకల కదలికల (టెక్టానిక్ మూవ్‌మెంట్) వల్ల ఏర్పడ్డాయి. అందుకే భారీ నిర్మాణాలు ఇక్కడ జరుగరాదు. చాలా ఆచితూచి నిర్మాణాలు జరపాలి. నేడు దీనికి భిన్నంగా జరుగు తోంది. అది ప్రమాదకరమైంది. అడవుల విధ్వంసం, భారీ ప్రాజెక్టుల కోసం జరిగే బ్లాస్టింగులు, నదీ గర్భంలో జరిగే ఇసుక తవ్వకాలు, నిలకడలేని చోట జరిగే నిర్మాణాలు ఇప్పటికే పెళుసైన హిమాలయాల్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఎంతవరకూ మానవ కార్యకలాపాలు అనుమతించగలవో హిమాలయాలకు ఒక లెక్కుంది. కాని విపరీతమైన నిర్మాణాలు, ప్రణాళికలేని టూరిజం, అన్ని వాతావరణాలకు (ఆల్ వెదర్) సరిపోయే రోడ్ల పేర నిర్మించిన చార్‌ధామ్ రోడ్డు వంటివి ఈ లెక్కను దాటుతున్నాయి. ఇవన్నీ ఈ ప్రాంతాన్ని మరింత దుర్బలంగా తయారు చేస్తున్నాయి. మనం వెంటనే కదలకపోతే పర్యావరణం మళ్లీ మార్చ వీలులేని స్థితికి నెట్టబడుతుంది. దానివల్ల మైదాన ప్రాంత ప్రజలతో సహా కోట్లాది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడతాయి. గత కొద్ది దశాబ్దాలుగా హిమాలయాల కథ ఈ ప్రమాదకర పరిణామంలో ఉంది. నదుల వెంట నిర్మించిన రోడ్లు పథకంలేని పట్టణీకరణకు గుర్తుగా మిగి లాయి. వరదలు వచ్చే ప్రాంతంలో పుట్టుకొచ్చిన పట్టణాలు, అస్థిరమైన పర్వత సానువుల్లో బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, పాఠశాలలు వంటి నిరంతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వ హిస్తున్నారు. వీటికి ఎటువంటి భూగర్భ అంచనాలు గాని, నియంత్రణలు గానీ లేవు. ఉదాహరణకు 'ధరాలీ'నే తీసుకుందాం. అది కొంత ఎత్తులోనే ఉంది. కాని కొట్టుకొచ్చిన ఒండ్రు, మట్టిపై నిర్మించిన మరో గ్రామం ధ్వంస మైపోయింది. దానికి బాధ్యులెవరు? అక్కడ నిర్మాణానికి అనుమతించిన ప్రభు త్వమా? ప్రమాదం ఉంటుందని తెలిసినా ఇండ్లు నిర్మించుకున్న ప్రజలా? బతుకు దెరువుకు అంతకంటే మార్గంలేని పరిస్థితులా? నిజానికి మనందరిదీ సమిష్టి బాధ్యతే! ముందే స్క్రిప్ట్ అంతా తెలిసినా మనం నిర్లక్ష్యం చేశాం. హిమాచల్‌లోని ఛిర్‌గావ్‌నే తీసుకుందాం. 1997లో మేఘ విస్ఫోటనం 200 మందిని బలిగొంది. దానికి ఆనాడు ప్రకృతిని నిందించారందరూ! కానీ, అది మానవ తప్పిదం. నిర్లక్ష్య నిర్ణయాలు, కార్పొరేట్ల పేరాశతో అస్థిరమైన అభివృద్ధి నమూనా పర్వతాన్ని పెళుసుగా తయారుచేసింది. స్థానిక ప్రజలకు తెలిసిన విషయాలుగాక అశాస్త్రీయ ప్లానింగ్ ఫలితమిది. 28 ఏండ్ల తర్వాత అదే ఛిర్‌గావ్ నేడు మరింత చిక్కటి జనసాంద్రతతో ఉంది. నాడు తుడిచి పెట్టుకుపోయిన ప్రాంతంలోనే నేడు బస్టాండ్, ఇతర భవనాలు నిర్మించారు. అడవుల్ని రక్షించాలని, భవనాల నిర్మాణాలు నియంత్రించాలనే శాస్త్రవేత్తల హెచ్చరికలు పట్టించుకునే నాథుడే లేడు. ఎందుకంటే రాజకీయులకు పర్యావరణ పరిరక్షణకన్నా, కార్పొరేట్లు, బిల్డర్ల లాభాలే ముఖ్యం. వారి దృష్టిలో నదులు, అడవులు, రియల్ ఎస్టేట్ నిర్మాణానికి పనికొచ్చే సాధనాలు. ఉపద్రవం జరిగిన తర్వాత బుల్‌డోజర్లు, హెలికాప్టర్లు వస్తాయి. అసలు జరుగకుండా చూసే ప్లానింగ్, స్లోప్ మ్యాపింగ్, మొత్తం సమా జాన్ని సన్నద్ధం చేసుకోవడం లాంటి వాటికి నిధుల లేమి వెంటాడుతోంది. రాజకీయ సంకల్పం అసలు కనపడడంలేదు. దీనికి పరిష్కారం కనుగొనడమంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదు. మనం కోరుకునే అభివృద్ధి ఏ విధమైంది? అది ఎవరికి లబ్దిచేకూర్చాలి? ఇవి కీలక ప్రశ్నలు. చర్చ దీన్నుండి పక్కదారి పట్టకూడదు. అసలు స్థానిక ప్రజల కేంద్రంగా ప్లానింగ్ జరగాలి. వారి సాంప్రదాయబద్ధమైన విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో సమ్మిళితం చేసి ఆచరణాత్మకమైన పరిష్కారాలు కనుగొనాలి. ఇదంతా జరగాలంటే నిర్ణయాలు కింది స్థాయి ప్రజా సమూహాలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజ బృందాలు కలిసి పనిచేసే ఏర్పాట్లుండాలి. అపుడు ప్రమాదాన్ని పసిగట్టగలుగుతారు. సుస్థిరాభివృద్ధికి ప్రణాళికలు రచించి అటు ప్రజల్ని, ఇటు పర్యావరణాన్ని కాపాడగలుగుతారు. అభివృద్ధి అనేది పైనుండి కిందికి రుద్దేదికాదు. ప్రజలతో, స్థానిక వాస్తవాలతో సంబంధం లేకుండా ఉండరాదు. కొండచరియలు విరిగి పడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుడి చర్యలు కాదని శాస్త్రవిజ్ఞానం చెప్తూనే ఉంది. వాతావరణ విధ్వంసం, రాజకీయ నిర్లక్ష్యం, కార్పొరేట్ దురాశవల్లనే ఈ పరిస్థితి దాపురించింది.

# అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి.

విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత.

బతుకమ్మ అంటేనే మహిళల పండుగ.

పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు.

రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.

వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి.

మంత్రి ధనసరి అనసూయ సీతక్క.





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) సెప్టెంబర్ 27 :** రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూనిఫామ్) పంపిణీ చేశారు.

అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు.

ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డి ఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో మహిళల తో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ తుల రవి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

30 లక్షలతో మున్సిపల్ శాఖ ఏర్పాట్లు

పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు

పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ (ప్రజా బలం దినపత్రిక )సెప్టెంబర్ – 27** వేములవాడ మున్సిపల్ పరిధిలో సద్దుల బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించిన బతుకమ్మలను ఆడపడుచులు మూలవాగులో నిమ్మజ్జనం చేశారు. అందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

వాడవాడనా బతుకమ్మలు

పట్టణంలో వేడుకలను ఆడపడుచులు వాడవాడనా ప్రత్యేక కూడళ్లలో అలుకు చల్లి, ముగ్గులు వేసి వాటిపై బతుకమ్మలను ఉంచి వాటి చుట్టూ బతుకమ్మ పాటలు పాడుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా సందడి చేశారు. కొన్నిచోట్లలో డీజే బాక్సుల సైతం ఏర్పాటు చేసి కోలాటాలు ఆడుతూ డ్యాన్సులు చేశారు.

తెలంగాణలో ఎక్కడా లేని సంస్కృతి

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం వేములవాడలో మాత్రమే ఏడు రోజుల పాటు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఏడో రోజు వేపకాయల బతుకమ్మను ఇక్కడ సద్దుల బతుకమ్మగా నిర్వహిస్తారు. కేవలం వేములవాడలో మాత్రమే పూర్వకాలం నుంచి ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఇక్కడి మహిళలు తమ పుట్టింటితో పాటు మెట్టినింటిలో కూడా బతుకమ్మను ఆడుతారు. ఈ ఆనవాయితీ వేములవాడలోనే తరతరాలుగా కొనసాగుతూ వస్తుంది. దసరా పండుగను యథావిధిగా ప్రతి ప్రాంతాలలో ఎలా జరుపుకుంటారో ఇక్కడి ప్రజలు కూడా అలానే జరుపుకుంటారు.

మున్సిపల్ తరఫున భారీ ఏర్పాట్లు

వేములవాడ పట్టణంలో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లకై మున్సిపల్ శాఖ దాదాపు 30 లక్షల రూపాయలతో టెండర్ ప్రాతిపదికన పనులను చేపట్టారు. 28 వార్డులలో లైటింగ్ సౌకర్యం, బతుకమ్మ ఆడే, నిమజ్జన ప్రదేశమైనా మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద చదును చేయడం మొరం పోయడం, బ్యారికేడింగ్, లైటింగ్, డయాస్, అరటి చెట్లు, ఫోటో వీడియో షూట్ తదితర పనులతో పాటు పట్టణంలో గుంతలు పడ్డ రోడ్లను సైతం పూడ్చడం, మున్సిపల్ విలీన గ్రామాలైన శాత్రాజ్ రాజ్ పల్లి అయ్యోరుపల్లి, తిప్పాపూర్, కొనాయిపల్లి, నాంపల్లిలలో పనులను చేపట్టారు.

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు** బతుకమ్మ నిమజ్జన వేడుకలు జరిగే మూలవాగు బతుకమ్మ తెప్పతో పాటు పట్టణంలో దాదాపు 200 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే రెండవ బైపాస్ రోడ్డు ప్రాంతానికి వాహనాలు రాకుండా ఇరువైపులా ట్రాఫిక్ ను మళ్ళించడం జరిగిందని, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

# దేవీ నవరాత్రుల సందర్భంగా రాజన్న ఆలయంలో అమ్మవార్లను దర్శనం చేసుకున్న పొన్నం సతీమణి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సతీమణి మంజుల శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి వద్ద కుంకుమ పూజ చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహక అధికారి రమాదేవి ఆమెకు స్వామివారి మరియు అమ్మవారి వస్త్రాలతో పాటు లడ్డు ప్రసాదం చేశారు.

# కోనసీమ వైసీపీలో కుంపట్లు

కాకినాడ, సెప్టెంబర్ 27 వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదువులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పుడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుదీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట..

## దశమి నాటికి అమరావతి సర్కార్ భవనం... ఓపెనింగ్ 6 ఎకరాలు... 160 కోట్లు..!

విజయవాడ, సెప్టెంబర్ 27 ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సిస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్‌ని ఉ+7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా "ం" అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు.దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుంటారు.5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తన కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావతిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్, వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి.నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014–19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది.

నిజానికి ఈ బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.

## పవన్ కు శత్రువులే... మిత్రులు

కాకినాడ, సెప్టెంబర్ 27, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మిత్రుల్లోనే శత్రువులు ఉన్నారు. ఆయన రాజకీయంగా ఎదగలేని వారు ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తన సొంత నియోజకర్గం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనక అదృశ్యశక్తి ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ స్పందిస్తారు. అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో నియోజకవర్గంలో తక్కువగానే పర్యటిస్తుంటారు. తనకు బదులు ఫైవ్ మెన్ కమిటీని నియమించిన జనసేనాని టీడీపీ, జనసేన పార్టీలో గ్రూపు విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాజాగా ఉప్పాడ తీరంలో మత్స్యకారులు రోడ్డెక్కడం వెనక టీడీపీ నేతల ప్రమేయం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సమస్య ఏంటంటే.. తీరప్రాంతంలో రసాయన పరిశ్రమల వల్ల ఉప్పాడ తీరంలో మత్స్యసంపదను కోల్పోతున్నామని మత్స్యకారులు రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య జలాలతో మత్స్య సంపద కనుమరుగవుతుందనిఅంటున్నారు. తమకు నష్ట పరిహారం చెల్లించాలని, పవన్ కల్యాణ్ వచ్చేంత వరకూ తాము ఆందోళన విరమించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. అయితే వచ్చే నెలపదో తేదీన తాను వచ్చి కలుస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వడంతో వారు తాత్కాలికంగా ఆందోళనను విరమించినప్పటికీ ఈ ఆందోళనలు మత్స్యకారులు చేయడానికి వెనక ఒక టీడీపీ నేత ప్రమేయం ఉందని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ పర్యావరణ, కాలుష్య నియంత్రణ వంటి విభాగాలకు మత్రి కావడంతో ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ ఆందోళనలకు మత్స్యకారులను ఆ టీడీపీ నేత రెచ్చగొట్టారంటున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ సీరియస్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది... తనపై ఉన్న ఆగ్రహంతో పాటు జనసేన ను బలహీనం చేయాలన్న ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మ వర్గీయులు ఈ ఆందోళనల వెనక ఉన్నారని జనసేన నేతలు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ను డీ ఫేమ్ చేయడానికి పిఠాపురం నియోజకవర్గంలో వర్మ అనుచరులు ఈ రకమైన స్ట్రాటజీని ప్లే చేస్తున్నారంటున్నారు. ఈ విషయం తెలిసిన పవన్ కల్యాణ్ తాను నేరుగా వచ్చి సమావేశం అవ్వడమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ కమిటీలో స్థానిక మత్స్యకార ప్రతినిధులకు కూడా చోటు కల్పిస్తామని తాత్కాలికంగా ఆందోళనను విరమించే ప్రయత్నంచేసినా భవిష్యత్ లో ఇలా ఎన్ని రకాలుగా పవన్ కల్యాణ్ పై బురద చల్లే ప్రయత్నం జరుగుతాయని, మిత్రులుగానే ఉంటూ ఈ పనికి పాల్పడుతున్న వారిపై ఒక కన్నేసి ఉంచాలని జనసేన పార్టీ నేతలకు చెప్పారని తెలిసింది.

## తక్కువ ధరలకే కూరగాయలు

విజయవాడ, సెప్టెంబర్ 27, ఏపీ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ప్రజలతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా ఒక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. ఈ రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు ప్రజలకు తక్కువ ధరలు కూరగాయలు దొరికేలా చూడాలని భావిస్తోంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రైతు బజార్లను ప్రారంభించారు. ఇవి విజయవంతంగా నడిచాయి కూడా. మధ్యలో ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో వాటి నిర్వహణ కష్టంగా మారింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ రైతు బజార్లపై దృష్టి పెట్టింది.సాధారణంగా నగరాలు, పెద్ద పట్టణాల్లోనే అప్పట్లో రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ప్రతి నగరంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ విజయవంతం అయింది. అందుకే ఇప్పుడు ప్రధాన పట్టణాలతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఒక రైతు బజారు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రైతులు కష్టపడి పండించిన కూరగాయలు, ఆకుకూరలకు మంచి గిట్టుబాటు ధరలు రావాలంటే రైతుబజార్లే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో రైతు బజార్లు కొనసాగుతున్నాయి. ఇకపై ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజార్ విధిగా ఉండాలన్న ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష కూడా చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 127 రైతు బజార్లు ఉన్నాయి. కొత్తగా మరో 80 రైతు బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది

# కాకాణిలో కొత్త జోష్

నెల్లూరు, సెప్టెంబర్ 27, తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలన్నీ ఒక ఎత్తు అయితే.. నెల్లూరు జిల్లా రాజకీయాలు మరొక ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ ఎప్పుడూ ఏదో ఒక అంశం హాట్ టాపిక్ గా మారుతూనే ఉంటుంది. ఒక్కో రోజు ఒక్కో వివాదం తెరపైకి వచ్చి రాజకీయ చర్చకు దారితీస్తూ ఉంటుంది. అలాంటి జిల్లాలో ప్రస్తుతం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యవహారం సరికొత్తగా మారింది. జైలుకెళ్ళి వచ్చాక ఆయనలో కొత్త జోష్ కనిపిస్తోంది. వైసీపీ ఏర్పడ్డాక జగన్మోహన్ రెడ్డితో కలిసి కొనసాగుతున్న వారిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. ఆనం కుటుంబానికి సన్నిహితంగా ఉండే కాకాణి, జిల్లా పరిషత్ చైర్మన్ గా నెల్లూరులో మంచి పేరే తెచ్చుకున్నారు. ఒక దశలో ఆనం కుటుంబానికి కాకాణికి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే ఆయన వైసీపీ గూటికి చేరారు. వైసిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ గా ఎక్కువ కాలం పని చేస్తూ పార్టీని భుజ స్కందాలపై వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ముఖ్య అనుచరుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. 2014, 19లో సర్వేపల్లి నుంచి వరుస విజయాలు. 2014లో, 2019లో రెండుసార్లు సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు కాకాణి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ విస్తరణలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి మంత్రిగా అవకాశం ఇచ్చారు నాటి సీఎం జగన్. మంత్రిగా కాకాణి బాధ్యతలు తీసుకున్న తర్వాత అంతకుముందు కంటే ఎక్కువ బాబు. లోకేష్, పవన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై లెక్క లేనన్ని కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాకాణి అవినీతి వెలుగులోకి. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కుప్ప కూలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ అవినీతిపై దృష్టి సారించారు. అందులో భాగంగా వరదాపురం వైట్ క్వార్ట్జ్ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రపై ఆరా తీశారు. కేసులు నమోదు చేశారు. ఈ కేసులో నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ కి వెళ్లారు కాకాణి. గతంలో ఉన్న 8 కేసుల్లో విచారణ చేపట్టి వాటిల్లోనూ రిమాండ్లు విధిస్తూ వచ్చారు. ఏకంగా 86 రోజులపాటు నెల్లూరు సెంట్రల్ జైల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి రిమాండ్ ఖైదిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అన్ని కేసుల్లోనూ వరుసగా ఊరట లభించి బెయిల్ ఇచ్చింది హైకోర్టు. మీడియాతో మాట్లాడొద్దు, నెల్లూరుకు రావద్దన్న షరతులు. వివిధ కేసుల్లో పిటి వారెంట్లు ఇచ్చిన సమయంలో విచారణ నిమిత్తం ఆయన జైలు నుంచి బయటికి వచ్చిన ప్రతి సందర్భంలోనూ చిరునవ్వు నవ్వుతూ తనకోసం వచ్చిన నాయకులకు, చేతులు ఊపుతూ వెళ్లేవారు కాకాణి. ఈ క్రమంలో హైకోర్టు బెయిల్ ఇచ్చాక కొన్ని షరతులు విధించింది. కేసుల గురించి మీడియా ఎదుట మాట్లాడకూడదని, నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టకూడదని, ప్రతి ఆదివారం విచారణాధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో జైలు నుంచి విడుదలైన వెంటనే కాకాణి తాడేపల్లికి వెళ్లిపోయారు. అయితే అంతకుముందు జైలు వద్ద మీడియాతో గట్టిగానే మాట్లాడారు. పలు కేసులు గురించి కూడా ప్రస్తావించారు. ఇక అక్కడి నుంచి అమరావతికి వెళ్లక హైకోర్టు ఇచ్చిన షరతులపై తిరిగి కోర్టులో పిల్ వేయగా నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టకూడదనే నిబంధన పై స్టే విధించింది కోర్టు.. మాజీ ఎమ్మెల్యే సతీమణికి పరమార్శ. తిరిగి నెల్లూరుకు వచ్చిన కాకాణి మొదట కావలి నియోజకవర్గం వెళ్లారు. అక్కడి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి పై వివిధ కేసులు నమోదైన నేపథ్యంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మిని పరామర్శించారు.

స్థానిక నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని, ప్రతి అధికారినీ గుర్తించుకుంటామని, ఖచ్చితంగా తమ ప్రభుత్వం 2029 లో వస్తుందని అన్నారు. తాము పవర్ లోకి వచ్చాక అందరి కథలూ తెలుస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. తర్వాత నెల్లూరు లోని తన నివాసానికి వచ్చిన కాకాణిని జిల్లాకి చెందిన వైసిపి నేతలు వరుసగా కలిశారు. మాజీ మంత్రి అనిల్ తో పాటు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు కాకాణితో భేటీ అయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ, జిల్లాలో వైసీపీని ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై కాకాణితో చర్చించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ మీడియాతో మాట్లాడిన కాకాణిలో నూతన ఉత్సాహం కనిపించింది. పక్క రోజు తన కుమార్తె పూజిత రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మాజీ సీఎం జగన్ తో తాడేపల్లిలో భేటీ అయ్యారు. తాజాగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు పోలీసుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్లో జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు తో కలిసి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ లో రాష్ట్ర నాయకత్వంలో కీలక నేతగా మారాలని ప్రయత్నం చేస్తున్నారనేది జిల్లా వ్యాప్తంగా జోరుగా జరుగుతోన్న చర్చ. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వల్లభనేని వంశీతోపాటు అనేకమంది వైసీపీ నేతలు జైలుకి వెళ్లి వచ్చారు. జైలుకెళ్ళి వచ్చాక ఆ నేతలు దాదాపు సైలెంట్ అయ్యారు. కాకాణి మాత్రం నూతనోత్సాహం ప్రదర్శిస్తూ కార్యకర్తల్లో కొత్త జోష్ నింపాలని చూస్తున్నారు. ఈ క్రమంలో తన జిల్లా అధ్యక్ష బాధ్యతను తిరిగి స్వీకరిస్తూ పార్టీ బలోపేతానికి కార్యచరణ రచిస్తున్నారు. అలానే తన కుమార్తె పూజిత రెడ్డికి ఇప్పటికే మహిళా భాగంకి సంబంధించి రాష్ట్ర పదవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దక్కింది.

ఈ నేపద్యంలో తన భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై కూడా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారట. మొత్తానికి జైలుకెళ్ళి వచ్చాక కాకాణిలో కొత్త జోష్ వచ్చిందని నెల్లూరు వైసీపీ వర్గాలు జోరుగా చర్చించుకుంటున్నాయి. మరి ఈ జోష్ ఇలానే కొనసాగుతుందా కాకాణి భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ ఏంటి..? తెలుసుకోవాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే

# టీడీపీ వర్సెస్ వైసీపీ

కడప, సెప్టెంబర్ 27, నువ్వు ఒక మాటంటే.. నేను నాలుగంటా.. అన్నట్లుంది నేడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు. అనడం ఎందుకు...? అనిపించుకోవడం ఎందుకు? అన్న సామెత ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఖచ్చితంగా సరిపోతుంది. 2019 నుంచి ఇటువంటి రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ లో ఊపందుకున్నాయి. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ లపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారు. అప్పుడు అధికారంలో ఉండబట్టి నడిచింది.. ఇప్పుడు అదే అధికారం కోల్పోయిన తర్వాత అదే పరిస్థితి వైసీపీ నేతలకు మాత్రమే కాదు పార్టీ అధినేత జగన్ కు కూడా ఎదురవుతుంది.2024 లో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వైఎస్ జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అని మంత్రుల నుంచి అందరూ సంబోధిస్తున్నారు. తొలిసారి మంత్రి అయిన వాళ్లు.. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు కూడా జగన్ ను ఏకవచనంతో సంబోధించడమే కాకుండా పులివెందుల ఎమ్మెల్యే అనే మాట్లాడుతున్నారు. ఇది వైసీపీ నేతలకు కాలుతున్నట్లుంది. ఇప్పటి వరకూ భరాయిస్తూ వచ్చిన వైసీపీ నేతలు ఇక తాము కూడా ఊరుకోబోమని శాసనమండలిలో గట్టిగా చెప్పకనే చెప్పారు. ఇకపై తాము కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును పులివెందుల ఎమ్మెల్యే అని, మంత్రులయినా వారి నియోజకవర్గం పేర్లు పెట్టి పిలుస్తామని గట్టిగా చెబుతున్నారు.పవన్ కల్యాణ్ ను పిఠాపురం ఎమ్మెల్యే అని, లోకేశ్ ను మంగళగిరి ఎమ్మెల్యే అనే తాము ఇక పిలుస్తామని వారు నేరుగా చెబుతున్నారు. నిన్న శాసనమండలిలో రమేష్ యాదవ్ చంద్రబాబును ఉద్దేశించి కుప్పం ఎమ్మెల్యే అని అనడంతో అధికార పార్టీ నేతలకు చిర్రెత్తుకొచ్చింది. దీనిపై అభ్యంతరాలు తెలిపారు. అయితే దీనికి సీనియర్ నేత బొత్స కూడా తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి అయినా పులివెందుల ఎమ్మెల్యే అని ఎందుకు అంటు?న్నారని ఎదురుదాడికి దిగారు. మొత్తం మీద జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అంటే.. తాము కుప్పం ఎమ్మెల్యే అని పిలుస్తామని తెగేసి చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాలి. అలాగే మాజీ ముఖ్యమంత్రిని పట్టుకుని ఒకసారి గెలిచిన వారు సయితం పులివెందుల ఎమ్మెల్యే అనడం అర్ధరహితమని, అవహేళన చేయడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఏపీ రాజకీయ నేతలు హుందాగా రాజకీయం చేస్తే మంచిదని చెబుతున్నారు

టెక్నాలజీతో ఫైట్...

ఒకప్పుడు రాజకీయాలు ఇలా ఉండేవి కావు. అధికార, ప్రతిపక్షాల మధ్య విధానాల పరంగానే రాజకీయాలు సాగేవి. అవి అక్కడితోనే ఆగిపోయేవి. కానీ ఇప్పుడు రాజకీయాలు వ్యక్తిగత కక్షలకు దారితీస్తున్నాయి. కుటుంబ వ్యవహారాలలోకి కూడా ప్రవేశిస్తున్నాయి. నేతల నోటి వెంట నుంచి బూతులు యధావిధిగా వస్తున్నాయి.

విలువలు అనేవి మంట కలిసి పోతున్నాయి. వలువలు అనేవి లేకుండా పోతున్నాయి. అలాంటి రాజకీయాలలో తెలుగు రాష్ట్రాలు ముందున్నాయి. ఇక ఏపీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.కూటమి వర్సెస్ ఫ్యాన్ పార్టీ మధ్య రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ప్రతిరోజు ఏపీలో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. పోటాపోటీగా విమర్శలు.. ప్రతి విమర్శలతో అక్కడ వాతావరణం యుద్ధ రంగాన్ని తలపిస్తోంది. ప్రస్తుతం ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ హాజరు కావడం లేదు. వాస్తవానికి అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరవుతారని వార్తలు వచ్చినప్పటికీ.. అవన్నీ నిజం కావని తేలిపోయింది. ప్రతిపక్ష హోదా లేనందున తాను అసెంబ్లీకి రాబోనని జగన్ అంటున్నారు. నిబంధనల ప్రకారం సీట్లు గెలుచుకోలేదు కాబట్టి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తామని చంద్రబాబు అంటున్నారు. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగానే చంద్రబాబు జగన్మోహన్ రెడ్డికి సరికొత్త స్కెచ్ వేశారు.కృత్రిమ మేధ సాంకేతిక ప్రపంచాన్ని ఊపేస్తోంది. కృత్రిమ మేధ తోనే జగన్మోహన్ రెడ్డికి చెక్ పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారు.

ఎందుకంటే ఏపీ అసెంబ్లీలో కృత్రిమ మేధా ఆధారంగా హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కొద్దిరోజులుగా దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది. డిసెంబర్లో జరిగే శీతాకాల సమావేశంలో దీనిని అందుబాటులోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. సభ్యుల హాజరు పట్టికలో సంతకం చేసి వెళ్తూ ఉండడంతో కచ్చితంగా లోపిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ దుర్వినియోగానికి చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

కృత్రిమ మేధ సహకారంతో పని చేసే కెమెరాలు సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తాయి. తద్వారా సంతకం పెట్టి వెళ్లడం కుదరదు. అన్నిటికంటే ముఖ్యంగా సభకు హాజరు కాకుండా రావడం కుదరదు. ఇది ఒక రకంగా జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరమైన పరిణామమని ఏపీ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ ఏఐ ఆధారిత హాజరు విషయంలో ఇంతవరకు వైసీపీ మాట్లాడలేదు.

దీనిపై ఆ పార్టీ నాయకులు ఏమంటారో చూడాల్సి ఉంది.

## రాజమన్నార్ అవతారంలో లోకనాయకుడు

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం శ్రీమలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలిసి కల్పవృక్ష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాజమన్నార్ అలంకారంలో శ్రీ మలయప్ప స్వామి అనుగ్రహం ఇచ్చారు. కల్పవృక్షం నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. కల్పవృక్ష వాహన దర్శనం వల్ల కోరిన వరాలను శ్రీవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం.

# లేహ్ లో ఏం జరుగుతోంది..

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు."ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు" అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది."సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు."ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు" అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, "ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు" అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు."తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు""చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం" అని జనరల్ హుడా వివరించారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం" అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే."మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్ధాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు."దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరుగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు" అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు."ఇక్కడి వాతావరణాన్ని చెడగొట్టే వారిని మేం వదిలిపెట్టం" అని హెచ్చరించారు.లద్దాఖ్‌లో 1989 ఆగస్టు 27న ఒక పెద్ద హింస జరిగిందని, అప్పుడు కేంద్ర పాలిత ప్రాంతం హోదాను డిమాండ్ చేస్తూ నిరసనలు జరిగిన సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆయన గుర్తు చేశారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష ప్రారంభించారు. లేహ్, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌తో చర్చలు జరుపుతున్నాం. ఈ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిల్లో కొన్ని చక్కటి ఫలితాలు కూడా వచ్చాయి" అని తెలిపింది.

## వైసీపీని వదలని అధికార కూటమి

విశాఖపట్టణం, సెప్టెంబర్ 27, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవమానాలు, శాంతిభద్రతల విఘాతం వంటి వాటిపై శాసనసభలో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో అప్పటి ఘోరాలను వివరిస్తూ ఎమ్మెల్యేలు వైసిపి పై విరుచుకుపడుతున్నారు. అప్పట్లో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం గురించి బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కామెంట్స్ చేశారు. దీంతో నందమూరి బాలకృష్ణ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో జరిగిన పరిణామాల గురించి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే అది వివాదంగా మారింది. అయితే శాంతి భద్రతలపై జరిగిన చర్చలో మాత్రం సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన మనసులో ఉన్న ఆవేదనను వ్యక్తపరిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, చర్యలతో ఒక మంచి మిత్రుడు ని కోల్పోయాను అంటూ శాసనసభ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో నలంద కిషోర్ అనే వ్యక్తిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కోవిడ్ కాలంలో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి తో పాటు విశాఖ మంత్రిని ఉద్దేశించి సోషల్ మీడియాలో ఒక పోస్టు వచ్చింది. దానిని స్నేహితులకు షేర్ చేసిన పాపానికి నలంద కిషోర్ ను అప్పట్లో పోలీసులు అరెస్టు చేశారు. స్థానికంగా విచారణ చేపట్టేందుకు అవకాశం ఉన్నా.. ఆయనను రోడ్డు మార్గంలో.. కోవిడ్ నిబంధనలకు వ్యతిరేకంగా.. కర్నూలు తీసుకెళ్లి విచారించారు. తరువాత బెయిల్ పై విడుదల చేశారు. అయితే ఈ అక్రమ అరెస్టుతో నలందా కిషోర్ కృంగిపోయారు. తరువాత ఆయనకు కరోనా సోకింది. చికిత్స పొందుతూ గుండెపోటు వచ్చి మృతి చెందారు. కేవలం వైసీపీ పెద్దల ఆదేశాలతోనే పోలీసులు అప్పట్లో అలా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయినలంద కిషోర్ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు సన్నిహితుడు. అప్పటి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టును షేర్ చేసిన పాపానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసుకుంది. విశాఖకు చెందిన ప్రముఖ వ్యక్తి కావడం, గంటా శ్రీనివాసరావుకు సన్నిహితుడు కావడంతో అప్పట్లో ఈ చర్యలకు దిగారు. నిన్న శాసనసభలో శాంతిభద్రతలపై చర్చించే క్రమంలో.. తన సన్నిహితుడు నలందా కిషోర్ ను గుర్తు చేసుకుంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భావోద్వేగంతో మాట్లాడారు. ప్రస్తుతం ఇదే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## టారిఫ్ ఎఫెక్ట్...
## వేగంగా ఇండియా అడుగులు

భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్‌ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.

రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయనున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోదీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఫ్రస్టేషన్

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 27, వాస్తవానికి ఏ రాష్ట్రానికి అయినా సరే పరిశ్రమలు రావాలని అక్కడి ప్రభుత్వం కోరుకుంటుంది. పరిశ్రమల వల్ల ఉద్యోగాలు పెరుగుతాయి. ఉపాధి పెరుగుతుంది. ప్రభుత్వాలకు దండిగా ఆదాయం వస్తూ ఉంటుంది. కానీ అలాంటిది ఓ అధికార పార్టీ ఎమ్మెల్యే ఓ పరిశ్రమ మీద చిందులు తొక్కారు. అగ్గి మీద గుగ్గిలమయ్యారు. అవసరమైతే ఆ ఫ్యాక్టరీని కాలబెడతానని వార్నింగ్ కూడా ఇచ్చారు. ఆయన మాట్లాడిన మాటలు.. చేసిన హెచ్చరికలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.ఉమ్మడి పాలమూరు జిల్లా ముదిరెడ్డిపల్లి శివారు ప్రాంతంలో అరబిందో ఫ్యాక్టరీ ఉంది. ఈ సంస్థ ఇక్కడ ఔషధాలు తయారుచేస్తోంది. ఈ ఔషధాల తయారీ అనంతరం వ్యర్థజలాలను సమీపంలో ఉన్న రైతుల పొలాలలోకి డంప్ చేస్తోంది. యాజమాన్యం వ్యవహార శైలిపై అక్కడి రైతులు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలికి అనేక పర్యాయాలు ఫిర్యాదు చేశారు. ఇందులో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కూడా ఉన్నారు. ఆయన అనేక సందర్భాలలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ చర్యలు శూన్యం. దీంతో ఆయనలో ఓపిక నశించింది. ఫలితంగా నేరుగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. దీనికి సంబంధించి ఒక కీలక వీడియోను విడుదల చేశారు."నాకు ఓపిక నశించింది. రైతుల పొలాల్లోకి వ్యర్థజలాలను అరబిందో సంస్థ డంప్ చేస్తోంది. ఇది అక్కడి రైతుల పంట పొలాలను సర్వనాశనం చేస్తోంది. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రైతుల పంట పొలాలలో పంటలు సరిగా పండడం లేదు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఎన్ని సార్లు చెప్పినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఓపిక నశించింది ఒక్కరోజులోనే అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్వయంగా తాను వెళ్లి అరబిందో ఫ్యాక్టరీని తగలబెడతానని" అనిరుద్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.జడ్చర్ల ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో సంచలనంగా మారాయి.

## దేశవ్యాప్తంగా ఏబీవీపీ ఆధిపత్యం..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దేశవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఘన విజయాలు సాధిస్తూ జాతీయవాద విద్యార్థి ఉద్యమంలో తన బలాన్ని చాటుకుంది. ఢిల్లీ యూనివర్సిటీ, జెఎన్‌యూ, పాట్నా యూనివర్సిటీ, హెచ్‌సీయూ వంటి ప్రముఖ విద్యా సంస్థల్లో ఏబీవీపీ గణనీయమైన సీట్లు గెలుచుకుంది. ఈ విజయాలు ఏబీవీపీ యొక్క సంస్థాగత బలం, అట్టడుగు స్థాయి నుంచి నిర్మించిన నెట్‌వర్క్, మరియు విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అయితే, ఈ విజయాల మధ్యలో ఇతర విద్యార్థి సంఘాలు బలహీనపడుతున్న ధోరణి, తక్కువ పోలింగ్ శాతం, స్థానిక గ్రూపుల ఆవిర్భావం కొన్ని ఆందోళనలను కలిగిస్తోంది.ఏబీవీపీ దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో అసాధారణ విజయాలు సాధించింది. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రధాన సీట్లను గెలుచుకోవడంతోపాటు, అధ్యక్ష అభ్యర్థికి 16,000 ఓట్ల మెజారిటీ లభించడం సంస్థ యొక్క జనాదరణను సూచిస్తోంది. జెఎన్‌యూలో 23 కౌన్సిలర్ సీట్లను కైవసం చేసుకున్న ఏబీవీపీ, పాట్నా యూనివర్సిటీలో చరిత్ర సృష్టించింది. మైత్రి మృణాళిని అనే యువతి అధ్యక్ష స్థానాన్ని గెలుచుకోవడం ద్వారా పాట్నా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైంది. హెచ్‌సీయూ యూనివర్సిటీలో ఏబీవీపీ క్లీన్ స్వీప్ చేయడం, ఉత్తరాఖండ్, అసోం, బెంగాల్‌లోని కొన్ని యూనివర్సిటీల్లో విజయాలు సాధించడం దీని జాతీయ స్థాయి ప్రభావాన్ని చాటుతోంది. సేవాలాల్ విద్యార్థి సంఘంతో కూటమి కట్టడం ద్వారా ఏబీవీపీ తన వ్యూహాత్మక శక్తిని మరింత పెంచుకుంది.ఏబీవీపీ యొక్క విజయాల వెనుక దాని సంస్థాగత నిర్మాణం మరియు స్వతంత్ర ఎజెండా ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. సుమారు 50 లక్షల మంది సభ్యులతో, అట్టడుగు స్థాయి నుంచి సంస్థను బలోపేతం చేస్తూ, రాజకీయ పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, విద్యార్థి సంబంధిత సమస్యలపై దృష్టి సారించడం ఏబీవీపీ యొక్క విజయ రహస్యం. బిహార్ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్ర లీకేజీ, నీట్-యూజీ అక్రమాలు, యూజీసీ నెట్ రద్దు, మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవకతవకలు, ఢిల్లీ టీచర్ సెలక్షన్ వివాదాలు వంటి సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతోంది. పరీక్షల్లో సౌకర్యాల కొరత, ఫలితాల ఆలస్యం, అనర్హులకు ఉద్యోగాలు వంటి అంశాలపై దాని ఉద్యమాలు విద్యార్థుల మద్దతును గెలుచుకున్నాయి.ఏబీవీపీ ఆధిపత్యం ఒకవైపు ఉండగా, ఇతర విద్యార్థి సంఘాలు బలహీనపడుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వంటి సంస్థలు విద్యార్థి సమస్యలపై పోరాటంలో వెనుకబడ్డాయి. పాట్నా యూనివర్సిటీలో ఆర్జేడీ, జేడీయూ సంబంధిత సంస్థలు, పంజాబ్‌లో స్థానిక పార్టీల విద్యార్థి సంఘాలు పోటీ ఇవ్వలేకపోయాయి. ఎన్ఎస్‌యూఐ వంటి సంస్థలు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ అనుకూల వైఖరిని ప్రదర్శించడం వల్ల ఓటర్ల నమ్మకాన్ని కోల్పోయాయి. ప్రయాగరాజ్‌లో ఎన్ఎస్‌యూఐ ప్రభుత్వ భూముల విషయంలో ప్రభుత్వానికి అనుకూలంగా నిలవడంతో నోటాకన్నా తక్కువ ఓట్లు సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు, స్థానిక గ్రూపులు గెలుస్తున్నప్పటికీ, వీరిలో జాతీయ విద్యావ్యవస్థపై అవగాహన లేకపోవడం ఒక సమస్యగా కనిపిస్తోంది.విద్యార్థి సంఘ ఎన్నికల్లో తక్కువ పోలింగ్ శాతం మరో ఆందోళనకర అంశం. హెచ్‌సీయూ మినహా, ఎక్కడా 70% పోలింగ్ నమోదు కాలేదు. ఢిల్లీ యూనివర్సిటీలో 58%, పంజాబ్‌లో 55%, పాట్నా యూనివర్సిటీలో 50% కన్నా తక్కువ పోలింగ్ జరిగింది. ఈ తక్కువ ఓటింగ్ శాతం విద్యార్థులలో రాజకీయ చైతన్యం తగ్గుదలను సూచిస్తుంది, ఇది భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాల సమర్థతను ప్రభావితం చేయవచ్చు.ఏబీవీపీ దేశవ్యాప్త విజయాలు దాని సంస్థాగత బలం, విద్యార్థి సమస్యలపై నిరంతర పోరాటం, స్వతంత్ర ఎజెండాకు నిదర్శనం. అయితే, ఇతర విద్యార్థి సంఘాల బలహీనత, తక్కువ పోలింగ్ శాతం, జాతీయ అవగాహన లేని స్థానిక గ్రూపుల ఆవిర్భావం విద్యార్థి రాజకీయాల్లో సమతుల్యతను సవాలు చేస్తున్నాయి. భవిష్యత్తులో, విద్యార్థి ఉద్యమాలు ఈ సవాళ్లను అధిగమించి, విద్యా వ్యవస్థలో నీతి, పారదర్శకత, న్యాయాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో వానలే..వానలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది.. ప్రస్తుతం వాయుగుండం.. వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాల్లో కొనసాగుతోంది.. గడిచిన 6 గంటల్లో, గంటకు 10కిమీ వేగంతో కదిలిన వాయుగుండం.. ప్రస్తుతానికి పూరికి 60 కి.మీ. గోపాల్‌పూర్(ఒడిశా)కి 70కి.మీ.,కళింగపట్నం(ఏపీ)కి 180 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది.. మరికాసేపట్లో వాయుగుండం.. గోపాల్‌పూర్‌కు దగ్గరగా దక్షిణ ఒడిశా -ఉత్తరాంధ్ర తీరాలలో దాటనుంది. దీనికి తోడు తెలంగాణ ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్ర మట్టం నుండి 7.6 కి మీ మధ్యలో ద్రోణి కొనసాగుతోంది.. వాయుగుండం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ.. నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు అలర్ట్ జారీ చేసిందివాయుగుండం, ద్రోణి ప్రభావంతో శనివారం, ఆదివారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు తెలంగాణలోని హనుమకొండ, జనగాం, జోగుళాంబ గద్వాల, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసిందిఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈరోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

వాయుగుండం ప్రభావతో ఆంధ్రప్రదేశ్ లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఇవాళ కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. తీరం వెంబడి 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

### గరుడ సేవ కోసం తిరుమల చేరిన గొడుగులు

తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ సేవ కోసం చెన్నైకు చెందిన హిందూ ధర్మార్థ సమితి తరఫున 9 గొడుగులు శనివారం తిరుమలకు చేరాయి. ఈ గొడుగులను సదరు సమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్ జీ టిటిడి చైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ లకు అందజేశారు. వరుసగా 21వ సారి శ్రీవారికి గొడుగులను సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతా రామ్, ప్రశాంతి, కృష్ణ మూర్తి వైద్యనాథన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ట్రంప్ ను లైట్ గా తీసుకుంటున్న దేశాలు

న్యూయార్క్, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్) ఐక్యరాజ్యసమితి (యూఎన్) జనరల్ అసెంబ్లీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. 2025 సెప్టెంబర్ 23న జరిగిన ఈ ప్రసంగంలో ట్రంప్ తన దేశ జాతీయత, స్వయం సమృద్ధి, ఇతర దేశాల విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది అంతర్జాతీయ సహకారానికి సవాలుగా మారింది, ఎందుకంటే ప్రపంచ నాయకులు ఈ ప్రస్తావనలకు మౌనంగా లేదా వ్యతిరేకంగా స్పందించారు. ఈ ప్రసంగం ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానాన్ని మరింత బలపరిచింది, కానీ ఇది గ్లోబల్ ఎకానమీ, డిప్లొమసీలో కొత్త ఉద్రిక్తతలను రేకెత్తించింది.ట్రంప్ 2018లో ప్రస్తావనలకు నవ్వులు వినిపించినప్పటికీ, 2025లో దళారులు మాత్రమే కనిపించాయి. ట్రంప్ తన ప్రసంగాన్ని మొదలుపెట్టేటప్పుడే టెలిప్రాంప్టర్, ఎస్కలేటర్ సమస్యలు తలెత్తాయి. వాటిగురించి జోక్ చెప్పి కొంత హాస్యాన్ని రేకెత్తించారు. అయితే, తర్వాత అతి తీవ్రమైన భాగాల్లో ? యూరప్ మైగ్రేషన్ విధానాలు 'ఓపెన్ బోర్డర్స్ ఎక్స్‌పెరిమెంట్'గా విమర్శించడం, క్లైమేట్ చేంజ్ ప్రెడిక్షన్లను 'స్టూపిడ్ పీపుల్' చేసినవిగా తప్పుబట్టడం ? డెలిగేట్లు మౌనంగా కూర్చున్నారు. బాడీ లాంగ్వేజ్ నిపుణుల ప్రకారం, ఈ మౌనం ట్రంప్‌ను తీవ్రంగా తీసుకోవడానికి మరింత ప్రాముఖ్యత ఇచ్చింది, కానీ అదే సమయంలో అసౌకర్యాన్ని కూడా వ్యక్తం చేసింది. ట్రంప్ తన పాలనలో 'సెవెన్ వార్స్'లను ఆపేశానని ప్రకటించారు. యూఎన్ సహాయం లేకుండానే అని వాదించారు. ఇది యూఎన్‌ను 'ఫెక్లెస్' సంస్థగా చిత్రీకరించింది. యూరోపియన్ లీడర్లు, ముఖ్యంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రాన్, ఈ విమర్శలకు 'ఎక్స్‌సెసివ్' అని స్పందించారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు క్లైమేట్ క్రైసిస్‌ను 'గ్లోబల్ థ్రెట్'గా పేర్కొన్నారు. ఈ స్పందనలు ట్రంప్ విధానాలు అంతర్జాతీయ సమూహాల్లో ఎంతో దూరంగా ఉన్నాయో చూపించాయి. ఫలితంగా యూఎన్ వేదిక ట్రంప్‌కు సవాలు విసిరే ప్లాట్‌ఫారమ్‌గా మారింది. ఇతర నాయకులు సహకారం కంటే వ్యతిరేకతను చూపించారు.ట్రంప్ ప్రసంగం తర్వాత, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రంప్ విమర్శలకు సూక్ష్మంగా స్పందిస్తూ, ఆయన గ్లోబల్ ఎథిక్స్, సమానత్వం, గౌరవం అవసరాన్ని బలపరిచారు. ప్రపంచ నాయకులు తమ అధికారాన్ని స్వయం గౌరవం కోసం కాకుండా, ప్రజల సేవకు ఉపయోగించాలని రిప్లర్‌గా చెప్పారు. ఇది ట్రంప్ వంటి 'నేషనలిస్ట్' విధానాలకు పరోక్ష విమర్శగా మారింది. సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని దిశానిర్దేశం చేసింది. ఈ ప్రసంగం ముస్లిం దేశాల లీడర్ల మధ్య ఒక కొత్త అలయన్స్‌ను సూచించింది. టర్కీ అధ్యక్షుడు రెజెప్ తైయిప్ ఎర్డోగాన్‌తో కలిసి, ఇది ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా ఒక యూనైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పరచడానికి దారితీసింది. ప్రబోవో ప్రసంగం యూఎన్ విలువలను పునరుద్ధరించడానికి ప్రేరణగా నిలిచింది, ప్రపంచంలో సహకారం, సమానత్వం లేకుండా శాంతి సాధ్యం కాదని హైలైట్ చేసింది.ఈ యూఎన్ సమ్మిట్ సందర్భంగా, భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం భారత?అమెరికా సంబంధాలు, దేశాభివృద్ధి చర్యలపై దృష్టి సారించింది. మోదీ పాలనలో ఆర్థిక రంగ అభివృద్ధి, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్మిక విధానాలు, గవర్నమెంట్ డిప్లొమసీని ప్రశంసించారు. భారతదేశం తన అనుగుణ ఆర్థిక మార్పుల ద్వారా ప్రపంచంలో ఎదుగుతున్నట్లు చెప్పారు. అయితే, ట్రంప్ విధానాలు ఈ సంబంధాలకు సవాలు విసిరాయిమోదీ?ట్రంప్ మధ్య మునుపటి 'బ్రోమాన్స్' ఇప్పుడు టారిఫ్ వివాదాలతో దెబ్బతిన్నది. 2025 జులైలో ట్రంప్ భారత ఎగుమతులపై 25% టారిఫ్ విధించారు, ఇది రష్యన్ ఆయిల్ కొనుగోళ్లు, యూఎస్ గూడ్స్‌పై భారత టారిఫ్‌ల కారణంగా 50%కి పెరిగింది. ఇది భారత జీడీపీకి 0.8% దెబ్బ తీస్తుందని అంచనా. మోదీ 'హెవీ ప్రైస్' చెల్లిస్తానని చెప్పి, ఫార్మర్స్, డెయిరీ సెక్టా?టర్లను రక్షించాలని నిర్ణయించారు.అమెరికా?భారత వ్యాపారం 500 బిలియన్ డాలర్ల లక్ష్యంతో ముందుకు సాగుతున్నప్పటికీ, ఈ టారిఫ్‌లు ఎగుమతులను ప్రభావితం చేస్తాయి. భారత్ హెచ్?1బీ వీసాలపై కూడా ఒత్తిడి ఎదుర్కొంటోంది. మోదీ ప్రసంగంలో ఈ సవాళ్లను ఎదుర్కొని, భారత్ స్వయం సమృద్ధికి దృష్టి పెట్టాలని సూచించారు. ఇది భారత ఆర్థిక విధానాల్లో మార్పులకు దారితీస్తోంది.యూఎన్ సమ్మిట్ సందర్భంగా, ప్రపంచ దేశాల మధ్య అధికార మార్పులు, టారిఫ్ విధానాలు చర్చనీయాంశాలుగా మారాయి. భారత్ జియోపాలిటిక్స్‌లో ఎదుగుతున్నది, చైనా?రష్యా సంబంధాల మధ్య సమతుల్యత పాటిస్తూ యూఎన్, అమెరికాతో అనుసంధానం చేసుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు భారత్‌ను రష్యా, చైనాతో దగ్గర చేయడానికి దోహదపడతాయి.జియోపాలిటిక్స్‌లో భారత్ అమెరికా?ఐరోపా అలయన్స్‌లలో చేరాలని ప్రయత్నిస్తోంది, కానీ రష్యన్ ఆయిల్ కొనుగోళ్లు కారణంగా టెన్షన్లు పెరుగుతున్నాయి. యూఎన్‌లో మోదీ ప్రసంగం గాజా, ఉక్రెయిన్ వివాదాల్లో భారత్ 'మల్టీ?అలైన్‌మెంట్' విధానాన్ని హైలైట్ చేసింది. టారిఫ్‌లు దేశాల మధ్య వ్యాపార రాజకీయాల్లో మార్పులు తీసుకొస్తున్నాయి ? భారత్ బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలతో పోటీ పడాల్సి వస్తోంది. భవిష్యత్తులో, భారత్ యూరప్, ఇతర ఆసియా దేశాలతో ట్రేడ్ డీల్స్ పెంచి, ఈ సవాళ్లను ఎదుర్కొనాలి. యూఎన్ సమ్మిట్ ప్రపంచ రాజకీయాల్లో కొత్త డైనమిక్స్‌ను చూపించింది.

# రసవత్తరంగా జూబ్లీహిల్స్ బై పోల్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 27, తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్ కు చేరుకుంది.

తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెక్ ఖారారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్ , బిజెపి వంతు.ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళ్తున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిసి అభ్యర్థినే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్ధమైంది. ముందస్తు వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పుడు మిగిలింది బిసి అభ్యర్థిని ప్రకటించడం మాత్రమే. అయితే ఇక్కడే కాంగ్రెస్ కు అస్సలు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్దానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడ సామాజికవర్గం నుంచి మురళీ గౌడ్ పోటీపడుతున్నారు.జూబ్లీహిల్స్ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా మొత్తంగా 11 బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. ఈ మొత్తం ఉపకులాల్లో అధికంగా మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్ గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నియోజవర్గంలో బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్ రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగు సార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్థిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిసిల తరువాత ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా చెప్పవచ్చు. బిజెపి సైతం తామేం తక్కువ కాదంటూ జూబ్లీహిల్స్ సీటు సొంతం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అభ్యర్థి ఎవరు అనేది ఓ క్లారిటీ రానప్పటికీ బిజెపి మాత్రం మా లెక్కలు మాకున్నాయంటూ దూసుకుపోతోంది.

ఇలా సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే, బిసి నినాదం గెలుపు తెచ్చిపెడుతుందనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. ఈ నేపథ్యంలో రెండు దశాబ్ధాల తరువాత జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య హోరాహోరీ పోరు రసవత్తరంగా మారింది.

# టీబీజేపీ ఎంపీలకు క్లాస్

హైదరాబాద్, సెప్టెంబర్ 27, తెలంగాణలో బిజెపి నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలపై ఢిల్లీ పెద్దలు ఫోకస్ పెట్టారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పాగా వేసేందుకు ఇప్పటి నుంచి ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగారనే చర్చ నడుస్తోందట. పార్టీలో పంచాయితీలు మాని అందరూ కలిసి పని చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నేతలు తీరు మార్చుకోవాలనే ఇండికేషన్ హస్తిన నుంచి వచ్చిందన్న టాక్ స్థానికంగా నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా పెట్టుకున్న బీజేపీ పెద్దలు. రాజకీయాల్లో అనుకున్న లక్ష్యాలు అధిగమించాలంటే పార్టీలో అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పని చేయాల్సి ఉంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ఎజెండాగా భవిష్యత్తులో తెలంగాణ అధికార పగ్గాలే టార్గెట్ గా ముందుకు వెళ్ళాలనే కాషాయ పార్టీ సంకల్పానికి సొంత పార్టీలోనే ఏ ఒక్క నేత సహకరించడం లేదనే టాప్ పొలిటికల్ సర్కిల్స్ లో పాటు ఢిల్లీ పెద్దల దాకా పోయిందట. రాష్ట్రంలో అనుకున్న ఫలితాలు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాగా వేయడమే కాషాయ దలం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వ్యూహాత్మకంగా పార్టీ బలోపేతానికి కార్యక్రమాలను ప్లాన్ చేస్తూ ఉంటే ఆ దిశగా ముందుకు వెళ్ళాల్సిన కొంతమంది కీలక నేతల అడుగులు పక్కదారులు పడుతున్నాయట. నాయకత్వం దిశా నిర్దేశానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారట. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగి పార్టీ బలోపేతం చేయాల్సిన నేతలు వారి వారి నియోజక వర్గాలకే పరిమితం అవుతున్నారట. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం లాంటి అంశాలు రాష్ట్ర బిజెపిని అదోగతి పాలు చేస్తున్నాయనే చర్చ సర్వత్రా నడుస్తున్న తరుణంలో రాష్ట్ర బీజెపీ ఎంపీలు ఢిల్లీకి వెళ్ళడం చర్చనీయ అంశంగా మారింది. తెలంగాణ బీజెపీ ఎంపీలంతా ఢిల్లీలో మకాం వేశారు. అంతర్గత విభేదాలపై నేతల స్ట్రోక్ ఇచ్చిన బాస్‌లు. పార్టీ అగ్రనేతలు మోడీ, షా, నడ్డాలు ప్రత్యేకంగా తెలంగాణ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారని టాక్ నడుస్తోంది. తెలంగాణ బిజెపీలో జరుగుతున్న పరిణామాలపై నేతల మధ్య ముదురుతున్న విభేదాల ముసలంపై నేతలకు గట్టిగానే స్ట్రోక్ ఇచ్చారనే చర్చ పార్టీ శ్రేణుల్లో నడుస్తోంది. రాష్ట్రంలో బీజెపీకి అధికారం అనే లక్ష్యాన్ని చేరేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ నూతన అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో పరిణామాలు పూర్తిగా గాడి తప్పిపోయాయని ఢిల్లీ పెద్దల దృష్టికి వెళ్ళిందట. గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆ పార్టీని ఒక కుదుపు కుదుపేసింది. రాజాసింగ్ రాజీనామా కీలక నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం వంటివి ఆ పార్టీ పరువును బజారు పెడుతున్నాయి. అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నారని అసహనం. అనేక అంశాలు అవకాశాలుగా వచ్చినప్పటికీ సొంత అజెండాలతో నడుస్తున్న రాష్ట్ర బిజెపీ నేతలు వాటిని అందుపొర్చుకోవడంలో విఫలం అవుతున్నారని ఢిల్లీ పెద్దల దృష్టికి వచ్చిందట. తాజాగా మాయల ఫకీరు ప్రాణం చిలుకలో ఉన్నట్టు కాలేశ్వరం అంశంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భవితవ్యం బిజెపీ చేతుల్లో పడినట్లయింది. కాళేశ్వరం అంశమే కాదు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో పూర్తిగా బీజెపీ విఫలం అయ్యిందనే చర్చ ఆ పార్టీలోనే జరుగుతోంది. ఇవన్నీ నిశ్చితంగా గమనిస్తూ వస్తున్న అధిష్టానం రాష్ట్ర బీజేపీ పై ఫోకస్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తూ వస్తుంది. ఇంతకాలం రాష్ట్ర నేతల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన ఢిల్లీ కమలనాథులు ఈసారి రాష్ట్ర బిజెపీ నేతలపై తీవ్ర అసహనంతో ఉన్నారట. ఇక నుంచి సిగ్నల్స్ క్రాస్ చేస్తామంటే ఫినాల్టీలు ఉండవు. ఏకంగా లైసెన్నే రద్దవుతాయనే సంకేతాలు తెలంగాణ బిజెపి ఎంపీలకు ఇచ్చారనే టాక్ ఇంటర్నల్ గా నడుస్తుంది. అందులో భాగంగానే ముందు రాష్ట్ర ఎంపీలపై ఫోకస్ చేశారనే టాక్ నడుస్తుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఎంపీలతో పార్టీ పరిస్థితులు అంతర్గత అంశాలపై పార్టీ పెద్దలు చర్చించారనే టాక్ వినిపిస్తుందట. తెలంగాణకు సంబంధించి దిశా నిర్దేశం చేసే అంశాలు ఏవి మాట్లాడడం లేదట. నేరుగా యాక్షన్ లోకే దిగారట. పద్ధతి మార్చుకుంటారా లేక మిమ్మల్ని మార్చమంటారా? ఇంకెన్నాళ్లు చూడాలి మీ పంచాయతీలు అనే విధంగా ఢిల్లీ పెద్దలు హెచ్చరికలు ఇచ్చారనే గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి.

మొత్తం మీద నేతల ఆధిపత్య పోరుతోనే కకావికలం అవుతున్న తెలంగాణ కమలం పార్టీపై అధిష్టాన పెద్దలు తీసుకునే నిర్ణయాలు ఏ విధంగా ఉండబోతాయనే చర్చ నడుస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక తర్వాత నేతల మధ్య రగులుకున్న మంటలు చల్లారకముందే తాజాగా కమిటీల రూపంలో మరో కుంపటి వచ్చి పడడంతో రాబోవు కాలంలో రాష్ట్ర బిజెపీ ముఖచిత్రం ఏ విధంగా ఉంటుంది? ఢిల్లీ పెద్దలు ఇచ్చిన సూచనలు డైరెక్షన్స్ ను పార్టీ నేతలు ఎలా ముందుకు తీసుకెళ్తారు అనేది చూడాలి

# లోకల్ బాడీ ఎలక్షన్స్ అంతా రెడీ

హైదరాబాద్, సెప్టెంబర్ 27, తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో వాగ్దానం చేసిన ఈ బీసీ కోటా జీవో నెంబర్ 9 విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఈ షెడ్యూల్ విడుదలయ్యే అవకాశంఉందని అధికారులు తెలిపారు. ఈ లోపు అధికారులతోఎస్ఈసీ సమావేశం నిర్వహిస్తారు. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించింది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న బీసీ కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, అన్ని వర్గాలకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% బీసీ కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా పరిషత్తులులో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిఖ చైర్మన్‌లు (31), జిఖుఅలు (566), ఓఖఖ ప్రెసిడెంట్లు (566), ఓఖుఅలు (5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000+) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవో జారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# భారీగా పక్కదారి పడుతున్న యూరియా

నల్గోండ జిల్లాలో యూరియా భారీగా పక్కదారి పడుతోంది. ఇటీవల ఓ ఎమ్మెల్యే గన్ మెన్ లారీ యూరియా ను పక్కదారి పట్టించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. తాజాగా శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా యూరియా తరలిస్తూ ఓ ఫెర్టిలైజర్ షాప్ యజమాని అడ్డంగా దొరికిపోయాడు. హాలియా మండల కేంద్రం లోని ప్రియాంక ఫెర్టిలైజర్స్ నిర్వాకం ఇది. యూరియా లోడ్ వచ్చిన వెంటనే లారీ నుండే ఆటోలలో యూరియా తరలించారు. సామాన్య రైతులకు రోజుల తరబడి లైన్లలో నిలబడితే ఓటీపీ ఆధారంగా రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. కానీ ఎటువంటి ఓటీపీ లేకుండా అర్ధరాత్రి వందల బస్తాల యూరియా తరలిస్తున్నా అధికారులు పట్టించుకొవడంలేదు. నిబంధనల ప్రకారం ఏవో సమక్షం లోనే యూరియా సరఫరా చేయాల్సి ఉన్నా గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి తరలిస్తున్న రెడ్ హ్యాండెడ్ గా ప్రియాంక ఫెర్టిలైజర్స్ నిర్వాహకులు దొరికిపోయారు. ఇదే నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర లో మూడు రోజుల క్రితం యూరియా కోసం తొక్కిసలాట జరిగింది. కొంతమంది వ్యాపారులు యూరియా ను అక్రమంగా దారి మళ్ళించి తమకు నచ్చిన రేటు కు అమ్ముకుంటున్నారు.

# ప్రభుత్వం చేతిలోకి మెట్రో..

# లాభామా...నష్టమా...

హైదరాబాద్, సెప్టెంబర్ 27, భారత రాష్ట్ర సమితి కొద్ది రోజులుగా చేస్తున్న ప్రచారమే నిజమైంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఎల్ అండ్ టి సంస్థ సిఎండి, ప్రభుత్వ మధ్య అంగీకారం కుదిరింది. తద్వారా మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఎల్ అండ్ టి కి ప్రస్తుతం 13 వేల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేయనుంది. అంతేకాదు ఎల్ అండ్ టి కి తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 2,100 కోట్లు నగదు చెల్లించనుంది..హైదరాబాద్ మెట్రో దశను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ?22 వేల కోట్లతో నిర్మించారు. మెట్రో నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని ఆస్తులను ఎల్ అండ్ టి సంస్థకు కేటాయించింది. అయితే మొదటి నుంచి కూడా మెట్రో నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టి సంస్థ అసంతృప్తిగా ఉంది. అనుకున్న స్థాయిలో టికెట్ల రేట్లు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోవడం.. ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో ఎల్ అండ్ టీ సంస్థ ప్రారంభం నుంచి కాస్త ఇబ్బందిగానే వ్యవహరించింది. ఇటీవలి కాలంలో మెట్రో రెండో దశను నిర్మించడానికి ప్రభుత్వం నేరుగా ముందుకు రావడంతో ఎల్ అండ్ టీ లో అసహనం మరింత పెరిగిపోయింది. దీంతో మొదటి దశ నుంచి తప్పుకోవడానికి తాము సుముఖంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేసింది. దీంతో ప్రభుత్వం కూడా ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయానికి అంగీకారం తెలిపింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హర్షాన్ని నింపుతుండగా.. గులాబీ నేతలు మాత్రం మండి పడుతున్నారు. రాజకీయంగా ఈ విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మెట్రో ను ప్రభుత్వం శ్రద్ధ చేసుకోవడం పట్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మన దేశంలో మెట్రో కొన్ని నగరాలలో మాత్రమే లాభదాయకంగా ఉంది. మిగతా ప్రాంతాలలో నష్టాలలోనే ఉంది. అందువల్లే ప్రభుత్వం దీనిని సొంతం చేసుకోవడం వల్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఇలాంటి స్థితిలో మెట్రోను సొంతం చేసుకోవడం.. ఆ స్థాయిలో డబ్బులు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ వల్ల కానప్పుడు.. ప్రభుత్వ మాత్రం ఎలా లాభదాయకంగా మారుతుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఆస్తుల నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తే పరిస్థితి మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అదే గనుక జరిగితే రేవంత్ తీసుకునే నిర్ణయం గేమ్ చేజర్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.. ప్రభుత్వం చేతికి మెట్రో వచ్చిన తర్వాత చార్జీలు పెంచుతారా? ఇంకా ఏమైనా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారా? లేక సొంతం చేసుకున్న ఆస్తులను విక్రయిస్తారా? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనుంది.. మరోవైపు మెట్రో రెండవ దశకు కేంద్రం అంతగా ఆసక్తి చూపించని స్థితిలో నిధులు లభ్యత ఎలా సాధ్యమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

రాజకీయాలు షురూ

తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు హైదరాబాద్ మెట్రో చుట్టూ తిరుగుతున్నాయి. హైదరాబాద్ మెట్రో నిర్వహణ నుంచి ఎల్ అండ్ టీ కంపెనీ పక్కకు తప్పుకుంది. ఆ కంపెనీ అప్పులతో పాటు.. కొంత మేర నగదును ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుంది. తెలంగాణ ప్రభుత్వం, ఎల్ అండ్ టి సంస్థల మధ్య అంగీకార పత్రాలు కూడా మార్పిడి అయ్యాయి. అతి త్వరలో హైదరాబాద్ మెట్రో తెలంగాణ ప్రభుత్వం చేతిలోకి రానుంది. అంతేకాదు మెట్రో రెండవ దశ నిర్మాణ పనులు కూడా పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది.హైదరాబాద్ మెట్రోను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా దక్కించుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేస్తుంటే.. గులాబీ పార్టీ నాయకులు మాత్రం విమర్శిస్తున్నారు. గులాబీ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో గురించి.. ఎల్ అండ్ టి పక్కకు తప్పుకోవడం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. " శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రోను కొనసాగించాలని ఎల్ అండ్ టీ కోరినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ ఒప్పుకోలేదు. అప్పటినుంచి వారి మధ్య గొడవ మొదలైంది. రేవంత్ వైఖరి వల్ల ఎల్ అండ్ టి సంస్థ వెళ్ళిపోతోంది. మేడిగడ్డకు ఉచితంగా మరమ్మతు చేయడానికి ఎల్ అండ్ టీ ఒప్పుకుంది. అలా మరమ్మతు చేస్తే మేడిగడ్డ బాగుపడుతుంది. అది ముఖ్యమంత్రికి ఇష్టం లేదు. అందువల్లే ఎల్ అండ్ టీ సంస్థను బయటికి పంపించారు. ఇందులో రేవంత్ ప్రభుత్వం సాధించిన విజయం ఏమీ లేదని" కేటీఆర్ ఆరోపించారు.హైదరాబాదులో మెట్రో కు 250 ఎకరాల భూములు ఉన్నాయి. ఈ భూములకు మార్కెట్లో విపరీతంగా విలువ ఉంది. కాంగ్రెస్ నేతల కన్ను ఈ భూముల మీద పడిందని.. అందువల్లే మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ని తప్పించేలా కాంగ్రెస్ నేతలు కుట్ర పన్నారని కేటీఆర్ ఆరోపించారు.. తెలంగాణ ప్రభుత్వం మెట్రోను తీసుకోవడం పట్ల కేంద్రం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించలేదు. మెట్రోను తెలంగాణ

# కేటీఆర్ కు లగ్జరీ కార్ లింక్..

హైదరాబాద్, సెప్టెంబర్ 27, లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేసి సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మి ప్రభుత్వానికి కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేశారన్న కేసులో కార్ల డీలర్ గా ఉన్న బషరత్ ఖాన్ అనే వ్యక్తి ఇళ్లు,కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ లో 'కార్ లాంజ్' పేరుతో సెకండ్ హ్యాండ్ కార్ల షోరూమ్ నిర్వహిస్తున్న బషరత్ ఖాన్ .. మే 2025లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అరెస్టు చేసింది. అతను అమెరికా, జపాన్ నుంచి లగ్జరీ కార్లు రోల్స్ రాయిస్, హమ్మర్ ఈవీ, ల్యాండ్ క్రూజర్ వంటివి దుబాయ్, శ్రీలంక రూట్‌లో తీసుకొచ్చి సెకండ్ హ్యాండ్ కార్లుగా చూపి.. ప్రభుత్వానికి 25 నుంచి 100 కోట్ల పన్ను ఎగ్గొట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. 30కి పైగా కార్లు ఇంపోర్ట్ చేసుకుని వీఐపీలకు అమ్మాడని ఈడీ గుర్తించింది.గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబసభ్యుల పేరుతో ఉన్న కంపెనీ ద్వారా రిజిస్టర్ నంబర్ ౧ఉ09ఆ6666తో ఉన్న ల్యాండ్ క్రూయిజర్‌ను బషరత్ ఖాన్ నుంచి కొనుగోలు చేశారని ఈడీ గుర్తించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బయటపెట్టారు. బషరత్ ఖాన్ ఇంటరోగేషన్‌లో కేటీఆర్ కుటుంబానికి అమ్మిన కార్ల గురించి చెప్పాడని ఆ కార్లను బ్లాక్ మనీతో కొన్నారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. అంశంపై మీడియా సమావేశంలో కేటీఆర్ ను జర్నలిస్టులు ప్రశ్నించారు. కేటీఆర్ ఈ అంశంపై స్పందించారు. తాను తప్పు చేయలేదని.. అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని అన్నారు. తాను అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఆర్ .. ఎస్ బ్రదర్స్ అంటే .. రేవంత్, సంజయ్ సోదరులు ఎన్ని కుట్రలు చేసిన..తప్పు చేయని తనను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. అయితే ఆ కారును బషరత్ ఖాన్ దగ్గర కొన్నారా లేదా అన్నది మాత్రం కేటీఆర్ చెప్పలేదు. అలాంటి కార్లను దిగుమతి చేసుకోవాలంటే వంద శాతం పన్నులు కట్టాల్సి ఉంటుంది. అంటే రెండు కోట్ల రూపాయలకు రెండు కోట్ల పన్నులు చెల్లించాల్సి ఉంటుంది .కానీ పన్నులు లేకుండా తీసుకు వచ్చి .. తక్కువ రేటు..సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మేయడం వల్ల ఆ టాక్స్ ను ఎగ్గొట్టవచ్చు. ఇప్పుడు ఈడీ కార్లు అమ్మిన బషరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఆయన వద్ద ఉన్నకారు ఎట్ హోం హాస్పిటాలిటీ సర్వీసెస్ అనే పేరు మీద రిజిస్టర్ అయి ఉందని ఈడీ గుర్తించినట్లుగా బండి సంజయ్ చెబుతున్నారు. ఈ కంపెనీలో ఓ డైరక్టర్లు గా.. కేటీఆర్‌తోపాటు కల్వకుంట్ల శైలిమ ఉన్నారు. కేటీఆర్ తోపాటు ఆయన సతీమణి ఈ కంపెనీలో డైరక్టర్ గా ఉండటంతో.. ఈ లావాదేవీపైనా ఈడీ దృష్టి పెట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో కేటీఆర్ .. అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది.

కూపీ లాగిన బండి సంజయ్

మొత్తం 8 లగ్జరీ కార్లు ఇంపోర్ట్ చేసిన బసరత్. ఈ బసరత్ అహ్మద్ ఖాన్ మొత్తం 8 లగ్జరీ కార్లను దిగుమతి చేసుకున్నాడు. అందులో ఒకటి రోల్స్ రాయిస్, రెండు లెక్సస్ కార్లు, 5 టయోటా లాండ్ క్రూజర్స్ ఉన్నాయి. అందులో ఒక లాండ్ క్రూజర్ ను కేటీఆర్ ఇప్పుడు వాడుతున్నారు. ఈ వాహనం ఇండియాలోకి ఇంపోర్ట్ చేసుకునేటప్పుడు బసరత్ ఖాన్ కేవలం 20 లక్షల 91 వేలుగా అతి తక్కువ అండర్ వాల్యూ చూపించారని డీఆర్ ఐ ఛార్జ్ షీట్ లో ప్రస్తావించింది. కస్టమ్స్, ఆఖీఎ అధికారులు చెబుతున్నదేంటంటే.. ఈ బసరత్ నుంచి కార్లు కొన్న వాళ్లు ట్యాక్సులు ఎగవేయడానికి క్యాష్ లో కొన్నారంటున్నారు. ఇది ఎంత వరకు నిజమో దర్యాప్తులో తేల్చాలి. మరి లాండ్ క్రూజర్ ను కేవలం 20 లక్షల రూపాయలుగా చూపిన బసరత్ ఖాన్., ఎట్ హోమ్ హాస్పిటాలిటీ కంపెనీ యాజమాన్యానికి ఎంతకు అమ్మాడు అన్నది తేలాల్సిన విషయం. కేటీఆర్ వాడుతున్న వెహికిల్ పై బండి డౌట్లు. లగ్జరీ కారు స్కామ్ నిందితుడు బసరత్ ఖాన్ దిగుమతి చేసిన ల్యాండ్ క్రూజర్లలో కేటీఆర్ ఎందుకు తిరుగుతున్నారు? ఆ కార్లు కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన కంపెనీల పేర్లతో ఎందుకు రిజిస్టర్ అయ్యాయి? మార్కెట్ ధర చెల్లించారా? లేదా తక్కువగా చూపించి కొనుగోలు జరిగిందా? పేమెంట్లు బినామీ పేర్లతో జరిగాయా? నకిలీ ఆదాయమా? లేదా మనీలాండరింగ్ ద్వారానా? వాస్తవాలు బయటకు రావాలి.. సంబంధిత శాఖలు దర్యాప్తు చేయాలి అని బండి సంజయ్ పోస్ట్ పెట్టారు. వీటికి తోడు ఆఖీఎ, కస్టమ్స్ అధికారులు కేరళ సహా దేశవ్యాప్తంగా హైఎండ్ లగ్జరీ కార్లను రాంగ్ రూట్లలో కొన్న వారి ఇళ్ల దగ్గర సోదాలు చేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది. ఆపరేషన్ నుమ్ ఖోర్ పేరుతో యాక్టర్లు సల్మాన్ దుల్కర్ సహా ఇతరుల ఇళ్లల్లో సోదాలు చేశాయి దర్యాప్తు బృందాలు. బండి సంజయ్ వేసిన క్వశ్చన్స్ పై బీఆర్ఎస్ నేతలు డైరెక్ట్ గా జవాబులు చెప్పలేని పరిస్థితి. ఏ షోరూంలో ఎవరు ఏ కారు కొంటున్నారో చూడడానికి బండి సంజయ్ కి కేంద్రమంత్రి పదవి ఇచ్చారా అని ఒకరు.. బండి సంజయ్ తన కార్లను ఏ షోరూంలో కొన్నారో, కేటీఆర్ కూడా అదే షోరూం నుంచే కొన్నారని మరొకరు మాట్లాడారు. సెకండ్ హ్యాండ్ కార్లను ఎవరైనా కొంటారు, ఇదేనా బండి సంజయ్ గొప్పగా కనిపెట్టిన విషయం అని ప్రశ్నించారు జగదీశ్ రెడ్డి. బీఆర్ఎస్ హయాంలో కొన్నవే వాడుతున్న మంత్రులు. ఈ మొత్తం మ్యాటర్ సంచలనంగా మారుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా రంగంలోకి దిగింది. ల్యాండ్ క్రూజర్ల దిగుమతి, కొనుగోళ్లలో గోల్ మాల్ జరిగినట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ ఆ ం ో ఎ ణ ల ం చేయడంతో ఈ అంశంపై ం ా ప్ర



ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. కేటీఆర్‌తో పాటు ప్రస్తుత రాష్ట్ర మంత్రులు వినియోగిస్తున్న ల్యాండ్ క్రూజర్ల కొనుగోళ్లు జరిగిన తీరుపై విచారణ జరపాలని రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ప్రస్తుతం మంత్రులు వాడుతున్న ల్యాండ్ క్రూజర్ వెహికల్స్? తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్నవి కాదని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వాటిని కొన్నారని పొన్నం గుర్తు చేశారు. ఈ వాహనాల కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు జరిగినా, స్మగ్లింగ్ జరిగినట్టు ఆధారాలున్నా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కేటీఆర్ వాడుతున్న ల్యాండ్ క్రూజర్ పైనా విచారణకు ఆదేశించామన్నారు. లగ్జరీ కార్ల స్కాంలో బసరత్ ఖాన్ పేరు. ఈ లగ్జరీ కార్ల స్కాంలో బసరత్ అహ్మద్ ఖాన్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. ఇతడు ఎవరంటే.. హైఎండ్ లగ్జరీ కార్ల డీలర్. గచ్చిబౌలిలో హైదరాబాద్ కార్ లాంజ్ పేరుతో షోరూమ్ ఉంది. గత పదేళ్లుగా దీన్ని నడుపుతున్నాడు బసరత్ ఖాన్. మొదట్లో చిన్న కార్లు మాత్రమే అమ్మేవాడు. రాను రాను లింకులు పెంచుకుని, హై ఎండ్ కార్ల దాకా విస్తరించాడు. అయితే బసరత్ ఖాన్ ను అహ్మదాబాద్ ?లో మే 16న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు అరెస్టు చేశారు. హమ్మర్ ఈవీ, కాడిలాక్ ఎస్కలేడ్, రోల్స్ రాయిస్, లెక్సస్, టయోటా ల్యాండ్ క్రూజర్, లింకన్ నావిగేటర్ వంటి ప్రీమియం మోడళ్లతోపాటు 30కి పైగా లగ్జరీ కార్లను దిగుమతి చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. బసరత్? ఖాన్ అమెరికా, జపాన్ వంటి దేశాల నుంచి లగ్జరీ కార్లను తెప్పించుకుని శ్రీలంక లేదా దుబాయ్ ద్వారా భారతదేశానికి మళ్లిస్తున్నట్లు ఆఫీసర్లు గుర్తించారు. రైట్ హ్యాండ్ డ్రైవ్ కు మోడీపై చేసి ఇంపోర్ట్. అమెరికా, జపాన్ ?లో అక్కడి అవసరాల ప్రకారం లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ కార్లను ఉత్పత్తి చేస్తుంటారు. అందుకే వాటిని దుబాయ్, శ్రీలంకకు తీసుకొచ్చాక.. లెఫ్ట్ సైడ్ డ్రైవ్ నుంచి రైట్ హ్యాండ్ డ్రైవ్ కు మోడిఫై చేసి నకిలీ పత్రాలతో ఇండియాకు దిగుమతి చేసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి. ఏదైనా వాహనం విలువ సుమారు కోటి రూపాయలు ఉంటే దాన్ని చాలా అండర్ వాల్యూ వేసి అంటే 40 లక్షలు, 50 లక్షలు మాత్రమే చూపుతూ ఇంపోర్ట్ చేయిస్తున్నాడు. ఇది అతడు ఆఖీఎ దర్యాప్తులో ఒప్పుకున్నాడు కూడా. ఇదే విషయాన్ని ఆఖీఎ ఛార్జ్ షీట్ లో మెన్షన్ చేసింది. ఇలా 100 కోట్ల దాకా బసరత్ అహ్మద్ ఖాన్ కస్టమ్స్ ట్యాక్స్ ఎగవేసినట్లు అంచనా వేశారు. హై ఎండ్ లగ్జరీ కార్ల అక్రమ దందా వెనుక పెద్ద మోడస్ ఆపరాండీ ఉంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే కార్లపై కోట్లల్లోనే సుంకాలు ఉంటాయి. ఇక విదేశాల నుంచి సెకండ్ హ్యాండ్ కార్లు అసలే దిగుమతి చేసుకోవద్దు. పూర్తి నిషేధం ఉంది. అయినా సరే లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ నుంచి రైట్ హ్యాండ్ డ్రైవ్ కు మార్చి గేమ్ నడిపిస్తున్నారు. వీటినే చాలా మంది సెలబ్రిటీలు కొంటున్నారు. ఇరుక్కుపోతున్నారు. అసలు ఈ దందా ఎలా నడుస్తుందో చూద్దాం. సెకండ్ హ్యాండ్ కార్ల దిగుమతిపై నిషేదం. ఇండియాలో లగ్జరీ కార్ల స్మగ్లింగ్ ఒక పెద్ద సమస్యగా తయారైంది. మన కస్టమ్స్ చట్టాల ప్రకారం సెకండ్-హ్యాండ్ కార్ల దిగుమతిపై నిషేధం ఉంది. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ రెసిడెన్స్ అంటే విదేశాల నుంచి భారత్ కు షిఫ్ట్ అయ్యే వారికి మాత్రమే మినహాయింపు ఉంది. అందులోనూ భారీగా ట్యాక్సులు చెల్లిస్తేనే కారు ఇండియాలో ల్యాండ్ అవుతుంది. లేకపోతే లేదు. ఇంత స్ట్రిక్ట్ రూల్స్ ఉన్నప్పటికీ హైఎండ్ కార్లు విచ్చలవిడిగా, చాటుమాటుగా ఇంపోర్ట్ అవుతూనే ఉన్నాయి. అక్రమ రూట్ల ద్వారా కార్లు తీసుకొచ్చి, ఫేక్ డాక్యుమెంట్లతో రిజిస్టర్ చేసి, బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఇది ట్యాక్స్ ఎగవేత, మనీ లాండరింగ్, ఫోర్జరీలు చేసి కథ నడిపిస్తున్నారు. అందుకే ఇప్పుడు ఆపరేషన్ నుమ్ ఖోర్ దేశంలో సంచలనంగా మారింది. సెప్టెంబర్ 23న కేరళలో పెద్ద ఎత్తున సోదాలు. సెప్టెంబర్ 23న కేరళలో కస్టమ్స్ ఆఫీసర్లు పెద్ద ఎత్తున లగ్జరీ కార్లపై సోదాలు చేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది. భూటాన్ భాషలో నుమ్ ఖోర్ అంటే వాహనం అని అర్థం. ఎందుకంటే భూటాన్ నుంచి భారత్ లోకి అక్రమంగా డంప్ చేసి తీసుకొస్తున్నారు. నిజానికి కేరళలో కస్టమ్స్ ఆఫీసర్లు ఒక్కసారిగా మూకుమ్మడిగా చెకింగ్స్ చేయడం వెనుక ఐదారు నెలల నుంచి గ్రౌండ్ వర్క్ నడుస్తోంది. హీరోలు, సెలబ్రిటీలు, పొలిటీషియన్లు ఎవరెవరు హై ఎండ్ లగ్జరీ కార్లు వాడుతున్నారు.. వాటి రిజిస్ట్రేషన్ నెంబర్లు.. అవి వారి చేతికి ఎలా వచ్చాయి.. ఇలాంటి విషయాలపై ఇంటెలిజెన్స్ కూపీ లాగింది. ఈ సమాచారం ఆధారంగా కోయంబత్తూర్ గ్యాంగ్ నెట్ వర్క్ బయటపడిందంటున్నారు. కేరళలో 30కి పైగా ప్రాంతాలు కొచ్చి, తిరువనంతపురం, మలప్పురం, త్రిస్సూర్, కుట్టిప్పురం లాంటి చోట్ల సోదాలు చేశారు. ఇందులో మలయాళ సినిమా స్టార్లు పృథ్వీరాజ్ సుకుమారన్, దుల్కర్ సల్మాన్ ఇళ్లు సహా ఇండస్ట్రియలిస్టులు, లగ్జరీ కార్ డీలర్ షోరూమ్‌లలోనూ తనిఖీలు చేశారు. సల్మాన్ దుల్కర్ కు లగ్జరీ కార్లపై చాలా ఆసక్తి ఉంది. ఆయనకు ప్రత్యేకంగా ఓ గ్యారేజే ఉంది. అన్ని రకాల హైఎండ్ కార్లు ఉన్నాయి. ఫెరారీ నుంచి ఃఓచి దాకా మెయింటేన్ చేస్తున్నారు. సరే అది అతని ఆసక్తి. కానీ విదేశాల నుంచి దిగుమతి అయిన కార్లు ఎలా వచ్చాయన్నది కస్టమ్స్ ఆఫీసర్లు తేల్చబోతున్నారు. కేరళలో వయా భూటాన్ నుంచి వచ్చిన కార్లు మొత్తం 150-200 ఉన్నాయని అంచనా. తక్కువ ధరకు భూటాన్ ఆర్మీ డీకమిషన్డ్ కార్లు. చాలా డిపార్ట్ మెంట్లలో రూల్స్ వయొలేట్ చేస్తే గానీ.. ఇలాంటి కార్లు మన రోడ్లపై తిరగలేవు. అందుకే ఈ కేసును క్రాక్ డౌన్ చేసే పనిలో దర్యాప్తు బృందాలు ఉన్నాయి. ఏయే ఆఫీసర్లు ఎలా ఈ వాహనాలకు అనుమతులు ఇచ్చారన్నది తేల్చబోతున్నారు. కేరళ ట్రాన్స్‌పోర్ట్ కమిషనరేట్, యీ, స్టేట్ పోలీస్, ఈడీ, ఊ, ఇన్‌కమ్ ట్యాక్స్, ఆఖీఎ, కస్టమ్స్ ఇలాంటి ఏజెన్సీలు విచారణలో ఇన్వాల్వ్ అవుతున్నాయి. భూటాన్ ఆర్మీ డీకమిషన్డ్ కార్లను తక్కువ ధరకు కొని ఇండో-భూటాన్ బార్డర్ ద్వారా తీసుకువస్తారు. పార్ట్‌గా డిస్‌మాంటిల్ చేయడం, పెద్ద పెద్ద కంటైనర్లలో దాచడం, టూరిస్ట్ పర్మిట్ తో డ్రైవ్ చేసుకుంటూ తీసుకొచ్చి భారత్ లో వదిలి వెళ్లడం ఇలాంటివి చేస్తారు. హిమాచల్ ప్రదేశ్ సహా వేర్వేరు చోట్ల మొదట రిజిస్టర్ చేసి, ఆ తర్వాత కేరళకు తీసుకొచ్చి అమ్ముతున్నట్లు ఐడెంటిఫై చేశారు. ఈ హైఎండ్ కార్ల స్మగ్లింగ్ ఒక సాఫిస్టికేటెడ్ నెట్‌వర్క్ గా మారింది. భారత్‌తో ట్రేడ్ అగ్రిమెంట్ వల్ల భూటాన్‌లో ఇంపోర్ట్ డ్యూటీలు తక్కువ. ఇలాంటి లూప్ హోల్స్ వాడుకుని దందా నడిపిస్తున్నట్లు గుర్తించారు. సో ప్రస్తుతం చేసిన సోదాల్లో ఇలాంటి కారు ఓనర్లకు డాక్యుమెంట్లు చూపించాలని కస్టమ్స్ నోటీసులు ఇచ్చింది. ఫేక్ పేపర్లు ఉంటే కస్టమ్స్ చట్టాలు, పన్ను ఎగవేత చట్టాల ప్రకారం కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.. అసలు విదేశాల నుంచి సెకండ్ హ్యాండ్ కార్లు కొనడమే నిషేధం. అయినా సరే మాయ చేసి దందా నడిపిస్తున్నారు. ఆపరేషన్ నుమ్ ఖోర్‌లో గుర్తించిందేంటంటే.. 200కు పైగా కార్లు భూటాన్ నుంచే వచ్చాయని తేలింది. ఇక బసరత్ ఖాన్ కేసులో దుబాయ్ లేదంటే వయా శ్రీలంక నుంచి తీసుకొచ్చారు. అక్కడే లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ నుంచి రైట్ హ్యాండ్ డ్రైవ్ కు మార్చి ఇంపోర్ట్ చేశారు. బసరత్ ఖాన్ అడ్డంగా దొరికిపోయాడు. ఇక్కడ సాధారణంగా కామన్ మ్యాన్ కు వచ్చే డౌట్ ఏంటంటే.. సెలబ్రిటీల దగ్గర కోట్లకు కోట్లు డబ్బులు ఉంటాయి. బడా వ్యాపారులు కోట్లాది రూపాయల టర్నోవర్ బిజినెస్ లు చేస్తారు. లగ్జరీ లైఫ్ గడుపుతుంటారు. లగ్జరీ కార్లలో తిరుగుతుంటారు. మరి ప్రశాంతంగా జీవితం సాగాలంటే.. ట్యాక్సులు కట్టి పెద్ద కార్లు కొనుక్కోవచ్చు. కానీ అలా జరగడం లేదు. తక్కువకే వస్తున్నాయి కదా అని ఇలా అక్రమంగా, దొంగచాటుగా, ట్యాక్సులు ఎగ్గొట్టి, వాల్యూ తక్కువ చూపించి దేశాలు దాటి వచ్చిన హై ఎండ్ లగ్జరీ కార్లను కొనుక్కుంటున్నారు. ఇలా సెర్చ్ ఆపరేషన్ జరిగినప్పుడు జవాబులు చెప్పలేక ఇరుక్కుపోతున్నారు.

## కొడిమ్యాల మండలం ఓటర్లసంఖ్య ఇదే




కొడిమ్యాల మండలం గ్రామపంచాయతీ ఓటర్ల సంఖ్య ఇదే అప్పారావుపేట పురుషులు 383 మహిళలు 405మొత్తం 788 చెప్యాల పురుషులు 1350 మహిళలు 1433 మొత్తం 2783 చింతల్లపల్లి పురుషులు 217 మహిళలు 228 మొత్తం 445 తిమ్మాయ్యపల్లి పురుషులు 538 మహిళలు 597 మొత్తం, 1135 దమ్మయ్యపేట పురుషులు 538 మహిళలు 379 మొత్తం 735 గంగారాం తండా పురుషులు 278 మహిళలు 311మొత్తం 589 గౌరపూర్ పురుషులు 344మహిళలు 360 మొత్తం 704 హిమ్మత్రావు పేట పురుషులు 574 మహిళలు 620 మొత్తం 1194కొడిమ్యాల పురుషులు 3687మహిళలు 3922మొత్తం 7609 కొనపూర్ పురుషులు 502 మహిళలు 537 మొత్తం 1039 కొండాపూర్ పురుషులు 454 మహిళలు 481 మొత్తం 1039నాచుపల్లి పురుషులు, 1960,,మహిళలు 2080 మొత్తం 4040 నల్లగొండ పురుషులు 678మహిళలు 734మొత్తం 1412నమిలికొండ పురుషులు 1125మహిళలు 1209మొత్తం 2334 నర్సింల పల్లి పురుషులు 246మహిళలు 269మొత్తం 515పూడూర్ పురుషులు 2092మహిళలు 2281 మొత్తం 4373 రామ కిష్టపూర్ పురుషులు 732, మహిళలు 808మొత్తం 1540రామ్ సాగర్ పురుషులు 207మహిళలు 227మొత్తం 434 శనివారం పేట పురుషులు 195మహిళలు 191మొత్తం 386 శ్రీరాముల పల్లి పురుషులు 444మహిళలు 477మొత్తం 921 సూరం పేట పురుషులు 261మహిళలు 304మొత్తం 565 తిప్పయ్యపల్లి పురుషులు 889మహిళలు 926మొత్తం 1815తిర్మలాపూర్ పురుషులు 795మహిళలు 838 తుర్క కాశినగర్ పురుషులు 261మహిళలు 237మొత్తం 498 కొడిమ్యాలమండలం మొత్తం మీద 38వేల 422 ఓటర్లు ఉన్నారు.

## సదాశివపేట (మం) నాగ్సన్ పల్లి వద్ద జాతీయ రహదారి 65 పక్కన భారీ వరద

### పొంగిపొర్లుతున్న నందికంది పెద్ద వాగు

సంగారెడ్డి సదాశివపేట (మం) నాగ్సన్ పల్లి వద్ద నందికంది పెద్ద వాగు పొంగిపొర్లుతోంది. దాంతో జాతీయ రహదారిను వరద ముంచెత్తింది. శిల్పా వెంచర్ లో నుంచి వచ్చిన వరదతో అర్ధరాత్రి హైవే చెరువును తలపించింది. అర్ధరాత్రి రోడ్డుకు ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వరద తగ్గడంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. గతేడాది కూడా వరదతో హైవే ముంపుకి గురైంది. రోడ్డు పక్కన ఉన్న పెట్రోల్ బంక్, హోటళ్లు, దాబాలు జలదగ్బందంలో వుండిపోయాయి.

## ఖతార్ లో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్ తెలంగాణ జాగృతి ఖతార్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ కార్యక్రమానికి ఖతార్ తెలంగాణ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఖతార్ తెలంగాణ ఆడబిడ్డలతో కలిసి కల్వకుంట్ల కవిత ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.

కవిత మాట్లాడుతూ తెలంగాణ బిడ్డలు బతుకుదెరువు కోసం బొగ్గుబాయి.. దుబాయికి పోయింద్రు అని చెప్పుకునేటోళ్లం. ఇక్కడికి వచ్చిన వారి కష్టాలు మాకు తెలుసు.. తల్లిదండ్రులు, కుటుంబాలను విడిచిపెట్టి ఇక్కడ క్యాంపులల్లో ఉంటూ మీకు వచ్చే జీతంలో ఎంతో కొంత మిగిల్చి ఇంటికి పంపుతరు. మీ మనసుల ఎంత దుఃఖం ఉంటదో తెలుసు.. ఆ దుఃఖం తీరాలని ప్రయత్నం చేస్తున్నాం.. త్వరలోనే మీరంతా తెలంగాణ కు వచ్చే మంచి రోజులు రావాలని, ఇక్కడే ఉన్నా బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఏ పండుగ వచ్చినా అక్కడ ఉన్న మీ కుటుంబానికి మీరు గుర్తుకు వస్తారు. నా మనసుకు కష్టంగా, బాధగా ఉంది.. కానీ జీవితంలో కొన్ని సందర్భాలు వస్తయ్.. యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు మనోడైనా.. మందోడు అయినా న్యాయం, ధర్మం ఎటు ఉందో చూడాలే. మీరు మనసుల మనది ఏం పెట్టుకోకండి.. మా సంగతి ఎట్లున్నా తెలంగాణ ప్రజలు బాగుండటం, తెలంగాణ హక్కులను రక్షించడం.. తెలంగాణ ప్రజల కోసం కొట్లాడడమే ఊపిరిగా పని చేస్తామని అన్నారు.

## నిండు కుండలా మూసీ నది

హైదరాబాద్ భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా, హిమాయత్ సాగర్ గండిపేట్ టు, చెరువుల గేట్లను, తెరిచి, వరద నీటిని, మూసి నదిలోకి, వదిలేయడంతో, ప్రస్తుతం మూసీ నది నిండుకుండలా, ప్రవహిస్తోంది, పురానాపూల్, నయాపూల్, గౌలిగూడ సిబిఎస్, శివాజీ బ్రిడ్జి, అఫ్జల్గంజ్, దళిత ప్రాంతాల గుండా, ప్రవహిస్తున్న మూసి నది, వరద నీటిలో, పురానాపూల్ హిందూ స్మశాన వాటిక, పురానాపూల్ బైపాస్ రోడ్డు, చారిత్రాత్మకమైన శివాలయం, ఎంజీబీఎస్ బస్ స్టేషన్ , ప్రాంతాల్లో నీరు చేయడంతో, ఒక్కసారిగా అన్ని నీట మునిగాయి, దీంతో, రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు, పురానాపూల్ బ్రిడ్జి, నయా ఫుల్ బ్రిడ్జి, బై నుండి, ప్రజలు, మూసిలో ప్రవహిస్తున్న, వరద నీటిని చూసి, ఒక్కసారి ఆశ్చర్యానికి లోనవుతున్నారు, కొందరైతే, సెల్ ఫోన్లలో వీడియోలు తీసుకోవడంతోపాటు, మూసినది బ్రిడ్జిపై నుంచి సెల్ఫీలు దిగుతున్నారు, ముందు తాగితే చర్యలో భాగంగా, పురానాపూల్ బ్రిడ్జి పైన నిర్వహించే, చిరు వ్యాపారులను, ఏ ఒక్కరిని కూడా విడిపోయిన పోలీసులు అనుమతించడం లేదు, మూసి ప్రధాన ద్వారాలు వద్ద, హైడ్రా సిబ్బంది పర్యవేక్షణలో కొనసాగుతుంది,

### సంగారెడ్డి జిల్లా కేంద్రాన్ని వీడని వరద

### రాత్రి కురిసిన వర్షానికి మరోసారి నీట మునిగిన కాలనీలు

సంగారెడ్డి జిల్లా కేంద్రాన్ని వరద పోటు వీడడంలేదు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పలు కాలనీలు మరోసారి నీట మునిగాయి. అర్ధరాత్రి ఇళ్లలోకి భారీ వరద చేరింది. దాంతో అయా కాలనీల ప్రజలు రాత్రంతా జాగారం చేసారు. నిన్న అస్తబల్, గాయత్రి నగర్, రిక్షా కాలనీ, మధురా నగర్, గాయత్రి నగర్ కాలనీలను వరద ముంచెత్తింది.పలు ఇళ్లల్లో నిత్యావసర వస్తువులు తడిచిపోయాయి. గల్లీ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వరద తీవ్రత మరింత పెరిగింది. జేసీబీతో రోడ్డును తవ్వి వరద నీటిని బయటికి పంపేందుకు ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఇళ్లలోకి చేరిన నీటిని రాత్రంతా బయట పంపిస్తూ కాలనీవాసులు గడిపారు.

# విప్లవ చైతన్యానికి మారుపేరు భగత్ సింగ్

-ఇన్ క్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రతి భారతీయుడిలో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు

-ఇప్పటి యువత భగత్ సింగ్ ని కచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలి

-నేడు అయన జయంతి

భగత్ సింగ్ ఈ పేరు వినగానే ప్రతి భారతీయుడి రోమాలు నిక్క పోడుచుకుంటాయి.




" ఇన్ క్విలాబ్ జిందాబాద్ " అంటూ ప్రతి భారతీయులలో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు, భరత మాత దాస్యపు శృంకాలాలు నుండి విముక్తి చేయడం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దివికేగిన నిప్పు కణిక షాహిద్ భగత్ సింగ్.ఆ దేశభక్తుడి ధైర్య సాహసాలు తెలుసుకుందాం బావి తరాలకు తెలియజేద్దాం.

పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కర్ కలాన్ ప్రాంతంలో సెప్టెంబరు 28, 1907 తేదీన కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు భగత్ సింగ్. అప్పటికే అతని కుటుంబసభ్యులు స్వతంత్రపోరాటంలో వున్నారు. ఈ పిల్లాడు పుట్టగానే జైల్ లో ఉన్న వారినందరినీ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అది పిల్లాడు పుట్టిన వేళావిశేషంగా భావించి ఆ బిడ్డకు" భగత్ " అని పేరు పెట్టారు.. భగత్ చిన్నప్పటి నుండే దేశపరిస్థితులు గమనిస్తూ పెరిగాడు..

భగత్ ను 12వ యేట తండ్రి ఆంగ్లేయుల పాఠశాలలో కాకుండా ఆర్యసమాజ్ నడిపే "ఆంగ్లో వైదిక్ "పాఠశాలలో చేర్చాడు. ఖల్సా పాఠశాలలకు కూడా పంపలేదు.

అదే సమయంలో జలియన్ వాలాబాగ్ దురంతం జరిగింది.13 యేళ్ళ భగత్ ఆ దుర్ఘటన విని కోపంతో ఊగిపోయాడు. జలియన్ వాలాబాగ్ కు వెళ్ళి ప్రతీకారం తీసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తూ రక్తంతో తడిసిన ఆ మట్టిని తిలకంగా తిద్దుకున్నాడు.

గాంధీజీ యుగం ప్రారంభమైంది.భగత్, గాంధీ ప్రసంగాలకు ఆకర్షితులైనాడు. గాంధీజీ స్వాతంత్రం తీసుకుస్తాడని నమ్మాడు. సహాయ నిరాకరణఉద్యమంలో 13యేండ్లకే పాల్గొన్నాడు. స్కూల్ లో విదేశ వస్తువులను తగలబెట్టాడు. ఉధృతిగా జరుగుతున్న సహాయనిరాకరణద్యమం చౌరీచౌరా దగ్గర హింసాత్మకంగా మారడంతో గాంధీజీ ఉద్యమం ఆపి ప్రభుత్వానికి లొంగిపోయాడు..ఇది భగత్ కు నచ్చలేదు..గాంధీ అహింస నినాదం నచ్చలేదు. బోల్షివీక్ విప్లవం సక్సెస్ కావడంతో యూరప్ ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేయసాగాడు. లెనిన్ మార్క్ ఎంగిల్స్ రచించిన పుస్తకాలు చదవసాగాడు..క్రమంగా సామ్యవాదం వైపు మళ్ళాడు.లాహోర్ లోని నేషనల్ కాలేజ్ లో చేరాడు.

భగత్ మంచి గాయకుడు.. కవిత్వం బాగా చెప్పేవాడు. 1923లో హిందీసాహిత్యసమ్మళన్ లో అద్భుతంగా కవితలు చెప్పడంతో దాని అధ్యక్షుడు భీమ్ సేన్ తో పరిచయం అయింది. అతను భగత్ లోని కాంక్షను గమనించి రాంప్రసాద్ బిస్మల్ ,అష్ఫకుల్లాఖాన్ లతో నడపబడుతున్న హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియేషన్ లో చేరమన్నాడు. 16 యేండ్ల కుర్రాడు ?మీసకట్టు కూడా ఏర్పడలేదు..తమ ముందు నిలబడి ఉద్యమంలో చేరతానంటే ఏమిచెప్పాలో బిస్మల్ కు అర్థం కాలేదు?.కానీ అష్ఫకుల్లాఖాన్ కు మాత్రం భగత్ లోని స్వాతంత్రకాంక్ష తీవ్రంగా ఉన్నట్లు కనిపించింది. భగత్ కు సభ్యత్వం ఇచ్చాడు. అక్కడ బిస్మల్ కవితలు భగత్ ను చాలా ఉత్తేజపరిచాయి. 1925 లో కకోరి రైల్ దోపిడీ జరిగింది. 1927లో బిస్మల్, అష్ఫకుల్లాఖాన్, రోహన్ సింగ్ లతో పాటు భగత్ బాబాయ్ ని కూడా ఉరితీశారు.

బిస్మల్, అష్ఫకుల్లా ఖాన్ చనిపోవడంతో హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియన్ ను "హిందూస్తాన్ రిపబ్లిక్ సోషలిష్టు అసోషియేషన్ "గా మార్చారు..

దీనికి చంద్రశేఖర్ అజాద్ , భగత్ సింగ్ , సుఖదేవ్ థాపర్ ,శివరాం, రాజ్ గురు, జై గోపాల్ ముఖ్యసభ్యులు. భారత్ లో తొలి సోషలిష్ట్ సంస్థ ఇదే? ఇదే కాకుండా నౌ జవాన్ సభ , కీర్తి కిసాన్ పార్టీలను స్థాపించి యువకులను విప్లవం వైపు విపరీతంగా ఆకర్షించేలా చేసాడు..

అయితే సైమన్ కమీషన్ కు వ్యతిరేఖంగా నిరసనలు చేస్తున్న లాలాలజపతిరాయ్ గారిని క్రూరంగా కొట్టడంతో ఆయన మరణించారు. దీనికి భగత్ ప్రత్యక్ష సాక్షి. ఆ సంఘటనకు కారణమైన స్కాట్ ను చంపాలని పథకం వేయగా పొరబాటున సాండర్స్ అనే పోలీసును కాల్చిచంపాడు భగత్.

భగత్ ను, సుఖదేవ్ ను చనన్ సింగ్ అనే పోలీసు పట్టుకోగా వీరిని వెంటాడుతూ వస్తున్న చంద్రశేఖర్ అజాద్ చనన్ సింగ్ కాల్చి భగత్ ను,సుఖదేవ్ ను కాపాడి తీసుకెళ్ళిపోయాడు. భగత్ ను కొన్ని రోజులు అజ్ఞాతంలో వుండమనగా?భగత్ సిక్కుల మతవిశ్వాసాలకీ విరుద్ధంగా తలవెంట్రుకలు కత్తిరించుకోని మారువేషంలో కరాచీకి వెళ్ళిపోతాడు.

ఇంతలో లార్డ్ కర్జన్ 1905 లో వేసిన విషవిత్తనం మొలకెత్తి విషవృక్షమై హిందూ ముస్లిమ్స్ మధ్య గొడవలకు దారి తీసింది.దీనితో కలత చెందిన భగత్ నాకు మతంలేదు. అది స్వార్ధపూరితమైనది..నేను నాస్థికుడినంటూ ప్రకటించాడు.

ఎటువంటి విచారణలేకుండా విప్లవవాదులను అరెస్ట్ చేయవచ్చనే చట్టం లాహోర్ శాసనసభలో ప్రవేశపెడుతున్నారని, దానికి నిరసనగా సభలో బాంబువేసి తర్వాత లొంగిపోయి కోర్టులో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా తన వాదనలు వినిపిస్తానన్న భగత్ మాటలను విప్లవసభ్యులందరూ సమర్ధించగా చంద్రశేఖర్ అజాద్ మాత్రం తీవ్రంగా వ్యతిరేఖిస్తూ?ఆంగ్లేయులు అంత విశాలహృదయులు కాదనీ ఆ ఆలోచన విరమించుకోమనీ చెప్పి..తాత్కాలికంగా ఆపుతాడు. అయితే చంద్రశేఖర్ అజాద్ లేని సమయం చూసి డమ్మీ బాంబును లాహోర్ శాసనసభలో వేసి లొంగిపోయాడు భగత్. ఆంగ్లేయుల విచారణలో సాండర్స్ చంపిన విషయం కూడా ఒప్పుకోవడంతో భగత్ ,రాజ్ గురు,సుఖదేవ్ లకు ఉరిశిక్ష పడింది.

25 ఏళ్ళ వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా భగత్ చేసిన సాహసం అసామాన్యం. ఇప్పటి యువత, రాజకీయ నాయకులు భగత్ సింగ్ ని కచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలి. ఈరోజు భగత్ సింగ్ జన్మదినం సందర్భంగా ఆయనకు ఘనమైన జోహార్లు అర్పిస్తున్నాము.

# బాలీవుడ్ నేలిన తెలంగాణ బిడ్డ సూపర్ స్టార్ పైడి జయరాజ్

-హీరోగా ఎదిగి హిందీ, ఉర్దూ,మరాఠీ, గుజరాతీ భాషల్లో సుమారు 170 చిత్రాల్లో నటించిన తెలుగువాడు పైడి జైరాజ్

-నేడు ఆయన జయంతి



ఈ తరం వారికి గుర్తు ఉండక పోవచ్చు కాని , పాతతరం వారికీ జై రాజ్ లేక జయరాజ్ నటన బాగా గుర్తుండే ఉంటుంది. నటుడుగా , నిర్మాత , దర్శకుడుగా హిందీ సినిమాలను కొన్నేళ్ళు శాసించిన జైరాజ్ తెలుగు వాడని అందులో తెలంగాణ వాడని అసలు ఎవరికీ తెలియదు. ఆయనకూడా ఎప్పుడూ చెప్పుకోలేదు కూడా .అలాంటి విలక్షణ హిందీ హీరో అసలుపేరు పైడి పాటి జయరాజ నాయుడు .బాలీవుడ్ లో పైడి జైరాజ్ .వెడల్పైన ముఖం ,కాంతివంతమైన కళ్ళు, చక్కని నటన ఆజానుబాహు స్పురద్రూపం , మంచి వాచకం జైరాజ్ ను హిందీ చిత్రసీమ అందలం ఎక్కించింది . పైడి జైరాజ్ భారత సినీరంగంలో ప్రసిద్ధ నటుడు, నిర్మాత మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత.

ఈయన 1909 సంవత్సరం సెప్టెంబరు 28 న తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ లో జన్మించారు. అందాల నటులైన ఈయన స్వయంకృషికి ప్రతీక. జైరాజ్ 156 చిత్రాలలో కథానాయకుడి పాత్రలతోపాటు మొత్తం 300 పైగా మూకీ, టాకీ సినిమాలలో నటించారు.

భారత కోకిల సరోజినీ నాయుడు గారు జైరాజ్ కు పినతల్లి అవుతారు. కరీంనగర్ జిల్లాకు చెందిన జైరాజ్ హైదరాబాద్ నిజాం కాలేజీలో చదివి సినిమాలపై మోజుతో 1929 లో ముంబాయి చేరుకున్నారు. తన ఇరవైయ్యోయేట 1930 లో తొలిసారిగా " స్పార్కింగ్ యూత్ " అనే మూకీ చిత్రంలో నటించారు. అదే సంవత్సరంలో " ట్రయంఫ్ ఆఫ్ లవ్ " అనే చిత్రంలో కథానాయకునిగా నటించారు. జైరాజ్ మొత్తం 11 మూకీ చిత్రాల్లో నటించారు. 1931 లో ప్రారంభమైన టాకీ యుగంలో ఆయన " షికారి " ఉర్దూ చిత్రంతో టాకీల్లో ప్రవేశించారు. తర్వాత కాలంలో శాంతారాం, పృథ్వీరాజ్ కపూర్ లాంటి పెద్ద హీరోల సరసన మరో పెద్ద హీరోగా పేరు తెచ్చుకున్నారు. నిరుపారాయ్, శశికళ, దేవికారాణి, మీనాకుమారి లాంటి హీరోయిన్ ల సరసన నటించారు. అనేక విజయాలనూ చవిచూశారు.

'మూకీ' సినిమా రోజులలో 11 సినిమాలలో, తరువాత సుమారు 156 'టాకీ' సినిమాలలో కథానాయకుడిగా, విలక్షణమైన నటుడిగా పలు వైవిధ్యమైన పాత్రలు పోషించారు. హిందీ, ఉర్దూ భాషలతో పాటు, కొన్ని మరాఠీ, గుజరాతీ భాషా చిత్రాలలో కూడా నటించారు. అనేక చిత్రాలలో ఎన్నో రకాల పాత్రలు ధరించినా ఇతను పోషించిన జాతీయ నాయకుల పాత్రలు దేశానికి గుర్తుండేవి, ప్రేరణ కలిగించేవి. ఒక నటుడిగా ఈ పాత్రలే ఎక్కువ సంతృప్తినిచ్చినట్లు ఆయన చెప్పేవారు. జైరాజ్ పోషించిన టిప్పు సుల్తాన్, పృథ్వీరాజ్ చౌహాన్, రాణా ప్రతాప్ మొదలైన చారిత్రక సంబంధ పాత్రలు విశిష్టమైనవి. బొంబాయి చిత్రసీమలో ప్రవేశించి హీరోగా ఎదిగి హిందీ, ఉర్దూ మొదలైన భాషల్లో సుమారు 170 చిత్రాల్లో నటించిన తెలుగువాడు పైడి జైరాజ్.

నటుడిగానే కాక మొహర్, మాలా, ప్రతిమ, సాగర్ లాంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇందులో ' సాగర్ ' చిత్రానికి నిర్మాత కూడా ఆయనే. ఎక్కువగా షాజహాన్, పృథ్వీరాజ్ చౌహాన్, రాణా ప్రతాప్, టిప్పు సుల్తాన్, అల్లావుద్దీన్, చంద్రశేఖర ఆజాద్ లాంటి చారిత్రక పాత్రల్ని ధరించిన జైరాజ్ తెలుగు వాడై వుండి కూడా ఒక్క తెలుగు చిత్రంలోనూ నటించలేకపోయారు.

పైడి జైరాజ్ మెహర్, రాజ్ ఘర్, మాల, ప్రతిమ అనే నాలుగు చిత్రాలకు దర్శకత్వం వహించాడు. పి.జె. ఫిల్మ్స్ యూనిట్ పతాకంపై ప్రసిద్ధనటి నర్గీస్ కథానాయికగా 'సాగర్' చిత్రాన్ని 1951లో నిర్మించాడు.

జైరాజ్ భారతీయ సినిమా వికాసానికి తన జీవితకాలంలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును 1980లో కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేసి గౌరవించింది.

ఈయన 2000 సంవత్సరం ఆగష్టు 11న పరమపదించారు.

# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు.

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి ( ప్రజాబలం) సెప్టెంబర్ 27 :** కలెక్టరేట్ ఆవరణం లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి,

గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని

నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు

జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా

-తెలుగుజాతికి ఆణిముత్యాల్లాంటి రచనలను అందించిన జాషువా

-నేడు ఆయన జయంతి



ఒక అంటరాని వాడు,పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువుతున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే,

క్రైస్తవుడైవుండి హిందూ నాటకాలు రాసి హిందూమతప్రచారానికి తోడ్పడుతున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైన జాషువా 1895 సెప్టెంబరు 28 న, గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు.తండ్రి వీరయ్యది యాదవ కులం,తల్లి లింగమ్మ క్రైస్తవ మతస్థురాలు.

ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత పోటు. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని,అవహేళనల్ని,ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుంచే

తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగచిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం,ఇలా లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రారంభించారు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే,మరికొందరు జాషువాను కులంపేరుతో తీవ్రంగా అవమానించారు.

జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కవిత్వం విని ఆనందించిన వారు, కరతాళ ధ్వనులతో తమ హర్షాన్నిప్రకటించిన వారు, అతని కులం తెలుసుకొని అవమానించారని, జాషువా ఆవేదన పడినా,నిరుత్సాహంతో క్రుంగిపోక "కళకు కులమతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు."విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటారు.

'భారతవీరుడు'అనేపద్యకావ్యాన్ని,'రుక్మిణీకళ్యాణం' అనేనాటకాన్ని,ఇక...ఫిరదౌసి,గబ్బిలం, నేతాజీ, బాపూజీ,,క్రీస్తు చరిత్ర,ముంతాజ్ మహల్(ఈ కావ్యాన్ని తాను అమితంగా ప్రేమించిన తన తల్లికి అంకితం ఇచ్చారు),శ్మశానవాటిక వంటి ఖండకావ్యాలు ఎన్నో రాసారు. మరెన్నో కవితా ఖండికలు అలనాటి ప్రముఖ సాహిత్య మాసపత్రిక 'భారతి 'లో వెలువరించారు.

కవితావిశారద,కవికోకిల,కవిదిగ్గజ,నవయుగ కవిచక్రవర్తి,మధుర శ్రీనాథ లాంటి బిరుదులను సాహితీ ప్రియులు ప్రదానం చేస్తే,ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, అవార్డులతో సత్కరించాయి.వీటన్నిటికీ మకుటాయమానంగా భారత ప్రభుత్వం 'పద్మభూషణ్ 'అవార్డుతో విశిష్ట పురస్కారాన్ని అందజేసింది.

"రాజు మరణించె, నొక తార రాలిపోయె
కవియు మరణించె ,నొక తార గగనమెక్కె
రాజు జీవించే ఱాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకల యందు"

అన్న జాషువా, ఆణిముత్యాల్లాంటి రచనలను తెలుగుజాతికి అందించిన జాషువా , 1971 జులై 24 న గుంటూరులో కీర్తిశేషులయ్యారు.

## జిల్లాలో వ్యవసాయ సాగుకు సమృద్ధిగా యూరియా నిల్వలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





సెప్టెంబర్ 27 : జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని,రైతులు అవసరం మేరకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం ఇస్లాంపుర ప్రాంతంలో గల మార్క్ ఫెడ్ జిల్లా కార్యాలయం,రాజీవ్ నగర్ ప్రాంతంలోని గోదాములను ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని,రైతులు అవసరం మేరకు తీసుకొని వినియోగించుకోవాలని తెలిపారు.జిల్లా వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో యూరియా పక్కదారి పట్టకుండా నిరంతరం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ...

### దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.

### 138 మంది వికలాంగులకు పరికరాల పంపిణీ.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/వికలాంగుల సంక్షేమంపై తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ని ఐటిఐ ప్రాంగణంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 138 మంది వికలాంగులకు పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య లు ముఖ్య అతిథులు హాజరై పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.16 మంది వికలాంగులకు బ్యాటరీతో నడిచే సైకిళ్లు 36 మంది వికలాంగులకు ట్రై సైకిల్ లు, 35 మంది వికలాంగులకు వీల్ చైర్లు, 15 మంది వికలాంగులకు మీడియం సైజ్ కుర్చీలు, 15 మందికి లార్జ్ సైజ్ కుర్చీలు, 11 మంది వినికిడి లోపం ఉన్నవారికి హియరింగ్ బర్డ్స్, పదిమంది అందులకు బ్లైండ్ వాకింగ్ స్టిక్ లో పంపిణీ చేశారు. వికలాంగులు తమ అవిటితనాన్ని చూసి ఆందోళన చెట్నవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆయుధ పూజ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాబలం)** నవరాత్రుల శుభసందర్భంగా దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధ పూజను ఆచార సంప్రదాయాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయడం విశేషం కళాశాల ప్రిన్సిపాల్ మరియు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆయుధ పూజను నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఉద్యోగులకు నూతన వస్త్రాలు అందజేయడం మా కుటుంబ స్ఫూర్తిని, బంధాన్ని మరింత బలపరుస్తుంది అని అన్నారు కార్యక్రమంలో కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య పాల్గొని సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవికుమార్, పుల్లయ్య, వెంకట్రావు, ప్రసన్న లక్ష్మీ, ప్రవీణ్, సాదిక్, రహమతి, శ్రావణి తదితరులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు పూజ అనంతరం విద్యార్థులు, సిబ్బందితో కలిసి పండుగ వాతావరణంలో కళాశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది పేర్కొన్నారు



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### -నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మంథని స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ నుండి మాలి దశ వరకు ముందుండి పోరాడిన నాయకుడు,మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వతంత్ర సమరయోధునిగా తెలంగాణ ఉద్యమకారునిగా, మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, సింగిల్ విండో డైరెక్టర్లు మాచిడి రాజు గౌడ్, ఆకుల రాజబాబు,గోబ్బురి వంశీ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జంజర్ల శేఖర్. పుప్పాల తిరుపతి,ఎస్కేయాకుబ్, ఇర్ఫాన్,పిల్లి సత్య నారాయణ,బండారి శ్రీకాంత్, పీక మల్లేష్, బోనాల నరేందర్, జనగమ సంతోష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అదనపు.ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్ ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బాపూజీ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అన్ని దశల ఉద్యమాలలోనూ స్ఫూర్తిగా నిలిచారని, అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐ. లు రామారావ్, శ్రీనివాస్ రావ్, ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎం.పి.టి.సి.,సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఎం.పి.టి.సి.,సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్.డి.ఓ.శ్రీనివాస్ రావుతో కలిసి మంచిర్యాల డివిజన్ పరిధిలోని 9 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ఎం.పి.టి.సి.,సర్పంచ్ స్థానాల కొరకు ఎస్.సి., ఎస్.టి.,బి.సి., జనరల్ రిజర్వేషన్లకు కేటాయింపు జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు.సర్పంచ్ స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 2 ఎస్.టి.,3 ఎస్.సి., 4 బి.సి.,2 జనరల్ స్థానాలు,చెన్నూరు మండలంలో 2 ఎస్.టి.,11 ఎస్.సి., 12 బి.సి.,5 జనరల్ స్థానాలు,దండేపల్లి మండలంలో 11 ఎస్.టి.,4 ఎస్.సి.,9 బి.సి.,6 జనరల్ స్థానాలు,హాజీపూర్ మండలంలో 4 ఎస్.టి.,3 ఎస్.సి.,3 బి.సి.,2 జనరల్ స్థానాలు, జైపూర్ మండలంలో 1 ఎస్.టి.,8 ఎస్.సి., 8 బి.సి.,3 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 9 ఎస్.టి.,6 ఎస్.సి.,10 బి.సి.,4 జనరల్ స్థానాలు,కోటపల్లి మండలంలో 3 ఎస్.టి.,12 ఎస్.సి., 12 బి.సి.,4 జనరల్ స్థానాలు,లక్షెట్టిపేట మండలంలో 2 ఎస్.టి.,4 ఎస్.సి.,7 బి.సి.,5 జనరల్ స్థానాలు,మందమర్రి మండలంలో 2 ఎస్.టి.,3 ఎస్.సి.,4 బి.సి.,1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం.పి.టి.సి.స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 1 ఎస్.టి.,1ఎస్.సి.,2 బి.సి.1జనరల్ స్థానాలు,చెన్నూరు మండలంలో 1 ఎస్.టి.,3 ఎస్.సి., 4 బి.సి.,1 జనరల్ స్థానాలు,దండేపల్లి మండలంలో 1 ఎస్.టి.,3 ఎస్.సి.,6 బి.సి.,4 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 1 ఎస్.టి.,2 ఎస్.సి.,3 బి.సి.స్థానాలు, జైపూర్ మండలంలో 4 ఎస్.సి.,4 బి.సి., 2 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 2 ఎస్.టి.,4 ఎస్.సి., 6 బి.సి.,3 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 1 ఎస్.టి.,3ఎస్.సి., 4 బి.సి.1జనరల్ స్థానాలు,లక్షెట్టిపేట మండలంలో 2 ఎస్.సి.,3 బి.సి.,3 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 1 ఎస్.టి.,1 ఎస్.సి.,2 బి.సి.,1జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని,నిబంధనల ప్రకారం మహిళలకు స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 27** :తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ సతీమణి స్వస్తిక,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు.ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చేయూత పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు.అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు,మహిళ ఉద్యోగులు,స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది

# జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు.

## మహిళా అధికారులు, ఉద్యోగినులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్లు.

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గార్ల కామెంట్స్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ.మహిళా సంక్షేమానికి ట్రేడ్ మార్క్ గా ప్రజా ప్రభుత్వ పాలన.తెలంగాణ మహిళల సాధికారత, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వానికి మహిళలు ఆశీస్సులు అందిస్తూ వెన్నుదన్నుగా నిలవాలి.

# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ.



**ములుగు జిల్లా ప్రతినిధి : ప్రజాబలం : సెప్టెంబర్ 27:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి,
ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి
ఎం. సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., అన్ రిజర్వ్డ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 03 ఎస్. టి., 02 ఎస్. సి., 04 బి. సి., 01 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది.

జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్. టి., 01 ఎస్. సి., 03 బి. సి., 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

## డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 12,564 గుంతలను పూడ్చివేత

## ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్




హైదరాబాద్, సెప్టెంబర్ 27: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.

సెప్టెంబర్ 27 శనివారం నాటికి నగరంలో మొత్తం 14,871 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 12,564 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 12,547 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 17 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.



జోన్ల వారీగా వివరాలు:

ఎల్.బి.నగర్ జోన్‌లో 2,611 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

చార్మినార్ జోన్‌లో 1,982 గుంతలను పూడ్చడం జరిగింది.

ఖైరతాబాద్ జోన్‌లో 1,693 గుంతలను పూడ్చడం జరిగింది.

శేరిలింగంపల్లి జోన్‌లో 1,405 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

కూకట్‌పల్లి జోన్‌లో 2,077 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

సికింద్రాబాద్ జోన్‌లో 2,796 గుంతలను పూడ్చడం జరిగింది.

జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

# హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ హైదరాబాద్ నగరంలోనూ, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ వరదతో ఎం.జి. బస్టాండ్, పరిసరాలు నీట మునిగాయని తెలిసిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు మొదలుపెట్టాయి. ప్రభుత్వ సూచనలను, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచిస్తున్నాను. వరద బాధితులకు ధైర్యం చెప్పి, వారికి అవసరమైన ఆహార అందించే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఇప్పటికే దిశానిర్దేశం చేయడమైనదని అయన వెల్లడించారు.

# మూసి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్, కమిషనర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** చాదర్ ఘాట్ బ్రిడ్జి, ఎంజీబీఎస్ బస్ స్టేషన్ , మలక్ పేట లోని పునరావాస కేంద్రాలకు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ,ఇతర అధికారులు .

జంట జలశయాల గేట్లు ఎత్తడంతో పై నుండి వస్తున్న వరద వల్ల చాదర్ ఘాట్ బ్రిడ్జి మునిగిపోవడం తో చౌదర్ ఘాట్ బ్రిడ్జిని పరిశీలించారు.

వరద ప్రభావం అధికంగా ఉండడంతో బ్రిడ్జి పై ప్రజలను ఎవరిని అనుమతించవద్దని పోలీసులను ఆదేశించిన మంత్రి

చాదర్ ఘాట్ బ్రిడ్జి సైడ్ వాల్స్ దెబ్బతినడంతో వరద తగ్గిన తరువాత వెంటనే బ్రిడ్జి పై నుండి ఎవరిని అనుమతించవద్దని సూచించటం

మూసి పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలు మునిగిపోవడంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారని ఇళ్ల వద్దకు ఎవరు రాకుండా చూసుకోవాలని తెలిపారు.

రాత్రి వరద దాటికి మునిగిపోయిన ఎంజీబీఎస్ బస్ స్టేషన్ ను పరిశీలించారు.. బస్సులు డైవర్ట్ చేయడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న చర్యల పై ఆరా తీశారు..

జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆల్టర్నేటివ్ రూట్లో వెళ్తుండడంతో వాటి బస్సు సూచనలు ప్రజలకు తెలియజేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిహెచ్ఎంసి హైదరాబాద్ అధికారులకు సూచించారు..

మంత్రి పొన్నం ప్రభాకర్ గారి కామెంట్స్

భారీ వర్షానికి చాదర్ఘాట్ లో లెవెల్ బ్రిడ్జ్ మునిగిపోయింది . పైనుండి వరద పోతుంది ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిపోయింది..



పురానాపూల్ వంతెన పైనుండి వరద పోతుంది

ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ప్రత్యక్షంగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాను

వరద వచ్చినప్పుడు ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం

పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు తాగునీటి సౌకర్యము, ఆహార పదార్థాలు, పిల్లలకు పాలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాం

జిహెచ్ఎంసి , హైదరాబాద్ కలెక్టర్, హైడ్రా, పోలీస్ వివిధ విభాగాలు సమన్వయం చేసుకొని పనిచేస్తున్నారు

వర్షాలు ఊహించిన దానికన్నా ఎక్కువగా కురుస్తున్నాయి.. ప్రజలు సహకరించాలి

అత్యవసరమైతేనే తప్ప బయటకి ఎవరు రాకూడదు.. బ్రిడ్జి పైనుండి వరదలు పోతుండడం వల్ల మూసి ప్రధాన దారుల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంది

రాత్రి ఒక్కసారిగా వరద రావడంతో ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో ఉన్న ప్రయాణికులను రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది

పండగ పూట ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఉండడానికి ప్రత్యామ్నాయ మార్గాల్లో బస్సులు నడుపుతున్నాం

ఉత్తర తెలంగాణ నుండి వెళ్లే ప్రయాణికులు జేబీఎస్ బస్టాండ్ నుండి.. వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు ఉప్పల్ నుండి, నల్గొండ వైపు వెళ్లే ప్రయాణికులు హయత్ నగర్ నుండి, మహబూబ్నగర్ వైపు వెళ్లే ప్రయాణికులు అరంగర్ వైపు నుండి బస్సులు నడుపుతున్నాం

ప్రయాణికులు లోకల్ బాసుల ద్వారా అక్కడికి వెళ్లి జిల్లా బస్సులకు ఎక్కి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు

ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశాం

ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం

వరద అధికంగా వస్తున్న ఇళ్లలో నే ఉండి ప్రాణాపాయం తెచ్చు కోవద్దు

చాదర్ ఘాట్ బ్రిడ్జి సైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి.. ఇంజినీర్స్ చెక్ చేసిన తరువాతనే దానిని మళ్ళీ ఉపయోగిస్తాం..

ప్రతిపక్షాలు బాధ్యత రాహిత్యంగా మాట్లాడితే సరికాదు.. విమర్శ కే పరిమితం అయితే ఇప్పుడు కూడా రాజకీయం చేస్తే మీ కర్మ

ప్రకృతిని ఎదిరించే శక్తి ఎవరికి ఉండదు

చెరువులు వరదలు ,కాలువలు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం

ఎవరికి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

ఎక్కడ ఇబ్బందులు ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నా

# వరద ప్రభావిత ప్రాంతాలలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పర్యటన

## ముసారాంబాగ్ లో మూసి నదిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పరిశీలన

## పునరావాస కేంద్రాల్లో వసతుల పరిశీలన

## ఆందోళన వద్దు... ప్రభుత్వం అండగా ఉంటుంది: వరద బాధితులకు కమిషనర్ భరోసా

## జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 27,2025:

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.

మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలలోకి తండ్రి వెళ్లాలన్నారు.

జిహెచ్ఎంసి అధికారులు 24లి7 అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.

మూసి ఉధృతి పెరగడంతో పరివాహక

వరద ప్రభావిత ప్రాంతాలలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్ శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు.

ముసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నిర్మాణంలో ఉన్న కొత్త వంతెన పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఇప్పటి వరకు పూర్తయిన వంతెన పనులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఇంజనీర్లు కమిషనర్ కు తెలిపారు.

వరద ఉద్ధృతికి కారణంగా %ూ1,ా%2 పిల్లర్ల మధ్య ఏర్పాటు చేసిన సెంట్రింగ్ మాత్రమే కొట్టుకుపోయిందని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు.

తరువాత కమిషనర్ అంబర్‌పేట సర్కిల్‌లోని గోల్నాకలంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జీహెచ్ఎంసీ పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.

వరద ప్రభావితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కేంద్రాల్లో అందిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

కేంద్రాల్లోని బాధితులకు భోజనం, తాగునీరు , వైద్య ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలెవరూ ఆందోళన చెందనవసరం లేదని.. ప్రభుత్వం అండగా ఉంటుందని కమిషనర్ ఆర్ వి కర్ణన్ వరద బాధితులకు భరోసా ఇచ్చారు%సిపిఆర్ఓ, జీహెచ్ఎంసీ కార్యాలయంచే జారీ చేయనైనది.

# కొట్టుకుపోయిన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలి...

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో భారీ వరద ఉద్రిక్తతకు రహదారి కొట్టుకుపోయింది సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్ మోమిన్ పేట్ వైపు రాకపోకలు నిలిచాయి విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సైదాపూర్ శివారులోని రహదారి స్థానిక నాయకులతో కలసి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు,కొట్టుకుపోయిన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలి అని కొండాపూర్ తహసిల్దార్ అశోక్ కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశించారు,సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు,వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రమత్తంగా లేదు .ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని తెలిపారు,నిర్లక్ష్యం చేయకుండా,సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిన రోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి అని అన్నారు,



40 ఎకరాల్లో పంట నష్టం... ఎమ్మెల్యే ను కలసిన రైతులు

సైదాపూర్ గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ఉన్న 40 ఎకరాలు వరి ,పత్తి పంటలు నష్టపోయాయని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు,భారీ వర్షాలతో 40 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు,రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని ప్రభుత్వానికి హితవు పలికారు,తక్షణమే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు,పంట నష్టపోయిన రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి ధైర్యాన్ని చెప్పారు...

# కడక్ షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే నాయిని




**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా సెప్టెంబర్27:**గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కడక్ షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ పోస్టర్ ను శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ శ్రమను నమ్ముకుని పనిచేస్తే వారిని విజయం వరించడం ఎలా జరుగుతుందో కళ్ళకు కట్టినట్లు కడక్ షార్ట్ ఫిల్మ్ లో చూపించారని అన్నారు.తను చేసే వృత్తి పట్ల ప్రతీ ఒక్కరికీ గౌరవం ఉండాలనే అంశం పైన కడక్ షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ ను రూపొందించామని ఆ చిత్ర నిర్మాత దర్శకులు ఐదులాపురం సనత్ కుమార్ తెలిపారు.హనుమకొండ నగరంలో తనదైన గెటప్ లో చాయ్ అమ్ముకుని జీవనం సాగించే ఒక వ్యక్తి యొక్క బయో ను ఈరోజు షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ లో చూపించామని,అందరూ తాము చేస్తున్నపనిలో నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ విజయం పొందాలని కోరుతూ ఈ వెబ్ సీరిస్ లో మొదటి బాగాన్ని శనివారం విడుదల చేసామని దర్శకులు సనత్ కుమార్ తెలిపారు.సనత్ ఫిల్మ్ ఫ్యాక్టరీ ద్వారా ఎంతో మంది సీనియర్,నూతన కళాకారులకు అవకాశం కల్పిస్తున్నామని సనత్ కుమార్ చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకన్న,ఈ చిత్రం ఎడిటర్ కందగట్ల వికాస్, నటీనటులు జంగా.రఘువీర్ యాదవ్,నాగబెల్లి అరుణ్ కుమార్, లావణ్య,చంద్రశేఖర్,కే పీ రావల్, ఓరుగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్ల కోసం కార్మికులకు కౌన్సిలింగ్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 27:**మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్ లో సింగరేణి ఎన్.సి. డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి మరియు శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 124 క్వాటర్స్ ప్రకటించగా,234 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, సీనియార్టీ ప్రకారం 43 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, సీనియర్ పి.ఓ కార్తీక్, మేనేజ్మెంట్ ట్రైని శ్యామ్, రాజలింగు (ఒ.ఎస్), పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చల్లా వెంకట్రాజం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ రూరల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఎస్సై వెంకట్రాజం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండల ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్స్, ట్రబుల్ మంగర్లు మరియు గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరిది దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని, అనవసరంగా కేసులు చేసుకొని ఇబ్బంది పడొద్దు అని ప్రజల కోసమే పోలీస్ ఉంది అని గ్రహించి ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఆయన సూచించారు.

# సద్దుల బతుకమ్మ కు ఘనమైన ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు





**సనత్ నగర్( ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 27** సద్దుల బతుకమ్మ కు ఘనమైన ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30 వ తేదీన కర్బలా మైదానం లో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ను 9 రోజుల పాటు మహిళలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని వివరించారు. ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ చివరిరోజు సద్దుల బతుకమ్మ ను కర్బలా మైదానంలో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ వేడుకలకు కర్బలా మైదానం పరిసరాలలోని మహిళలే కాకుండా సికింద్రాబాద్ ప్రాంతంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా మహిళలు వేలాదిగా వస్తారని చెప్పారు. బతుకమ్మకు వచ్చే మహిళలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడకుండా మొబైల్ జనరేటర్ లను అందుబాటులో ఉంచాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. లైట్ల కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కూడా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరిసరాలలో ఎక్కడ డ్రైనేజీ లీకేజీలు లేకుండా చూడాలని, త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న హుస్సేన్ సాగర్ లోని బతుకమ్మ ఘాట్ లో బతుకమ్మ లను నిమజ్జనం చేస్తారని ఆ ప్రాంతంలో చెత్త, ఇతర వ్యర్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాలలో అదనపు లైట్ ల ఏర్పటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని శాఖల అధికారులు కోఆర్డినేషన్ తో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బన్సీలాల్ కార్పొరేటర్ కుర్మ హేమలత, రాంగోపాల్ పేట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, DC డాకు నాయక్, DE మహేష్, శానిటేషన్ DE వెంకటేష్, వాటర్ వర్క్స్ DGM ఆశిష్, ఎలెక్ట్రికల్ DE దుర్గాప్రసాద్, ఆర్ అండ్ బి EE మోహన్, లేక్స్ DE గణేష్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# సైడ్ డ్రైనేజ్ ను దగ్గరుండి శుభ్రం చేయించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ





**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని ఇంటింటి చెత్తను స్వచ్ఛభారత్ చెత్తబండికి వేపించడం మరియు సైడ్ డ్రైనేజీలు శుభ్రం చేయించడం జరిగినది మరియు ఎప్పటి కప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు







**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 27:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లా వైద్య ఆరోగ్య, కో ఆపరేటివ్, పరిశ్రమలు, సమాచార శాఖల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటే విధంగా బతకమ్మ సంబరాలు జరిగాయి. తీరొక్క పూలతో పెద్దగా బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో ఘనంగా బతుకమ్మను ఆడారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఎం అండ్ హెచ్ ఓ ఉమాగౌరీ, కో ఆపరేటివ్ అధికారి వెంకటరెడ్డి, సమాచార శాఖ అధికారులు నాగాంజలి, స్వర్ణలత సాంస్కృతిక కళాకారులు, మహిళ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న బాలయ్య

విజయవాడ ఇంద్రకీలాద్రి పై శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో ఉన్న దుర్గమ్మ ను ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దర్శించుకున్నారు. అయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తరువాత అయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉంది. దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నా. తండోపతండాలుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం కఠోర దీక్షతో వస్తున్నారు. అమ్మవారి దృష్టిలో అందరూ ఒక్కటే. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. దసరా ఏర్పాట్లు బాగున్నాయి . 0

## ఎటిసి సెంటర్ల ద్వారా నైపుణ్యాభివృద్ధి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి






**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 27:** ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) సెంటర్ల ద్వారా మీలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని బయటికి తీసి మీకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఐటిఐ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.

శనివారం శామీర్ పేట్ మండలంలో ఐటిఐ కాలేజీలో జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ఎటిసి సెంటర్ ను ప్రారభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని బయటికి తీసేందుకు ఐటిఐ లను పునరుద్దరించి నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎటిసి సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుతున్న టెక్నాలజీకనుగుణంగా మీరు ఆలోచించి ఆవిష్కరణలను రూపొందించాలని అన్నారు. మీరు నేర్చుకునే అంశం గురించి తప్పకుండా మీ తోటి వారితో చర్చించాలని తద్వారా అంశం పై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. మీలోని భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడేలా మిమ్మల్నిమీరు తీర్చి దిద్దుకోవలన్నారు. అందువల్ల భవిష్యత్తులో ధైర్యంగా ఇంటర్వ్యూలలో సమాధానం ఇవ్వగలుగుతారని విద్యార్థులకు హితబోధ చేసారు. చాలా వరకు విద్యార్థులకు ఇంటర్వ్యూలలో థియరీ నాలెడ్జ్ ఉంటుంది కాని ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోవడం ద్వారా ఉద్యోగాలు రావడం లేదని, ఈ సమస్యనధిగమించేందుకే ప్రభుత్వం ఎటిసి సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి మీరు థియరీ తోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలన్నారు. ఎన్ని విషయాలు తెలిసి ఉన్నప్పటికి వాటి గురించి బయటకి చెప్పగలిగినప్పుడే గుర్తింపు వస్తుందని అన్నారు. మీలోని సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోని ఏదో ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే విధంగా పేద్దగా ఆలోచించాలని విద్యార్థులకు తెలిపారు. మీరు చదివే అంశాల గురించి ఎక్కువగా విశ్లేషణ చేస్తుంటే మీకు కొత్త కొత్త ఆలోచనలు వస్తుంటాయని వాటిలో ముఖ్యమైన అంశాల గురించి చర్చించాలని సూచించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి కలెక్టర్ ఎటిసి సెంటర్లోని మిషనరీలకు పూజ చేసారు. అనంతరం కలెక్టర్ ఎటిసి సెంటర్లోని గదులను కలియ తిరిగి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాధిక, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ లలిత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన టెక్నికల్ శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించాలి

## విద్యార్థులు ఏటీసీ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 27 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** మర్పల్లి/టాటా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకొని ఏటిసి సెంటర్లను విద్యార్థులకు ట్రైనింగ్ అందిస్తుందని ఈ టెక్నికల్ ట్రైనింగ్ పొందిన విద్యార్థులకు తప్పకుండా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నూతన ఏ టి సి సెంటర్ను స్థానిక నేతలతో ఏటీసీ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుపవాద్యులైన అధ్యాపకులతో బోధన ఉంటుందని ఏటిసి లో చేరి శిక్షణ తీసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా లేదా ఉద్యోగం కల్పించేలా టాటా ప్రైవేట్ కంపెనీ భరోసా ఇస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు అనుబంధంగా ఏటిసి సెంటర్లను ఏర్పాటు చేసి ప్రవేశాలు కల్పిస్తుందన్నారు. దీనికి కేవలం పదో తరగతి విద్యార్థి ఉంటే చాలని వృత్తిని నైపుణ్యంతో పాటు జీవితానికి దారిచేపే ఈ కోర్సులపై




యువత దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే విధంగా ఐదు కోర్సులను అందుబాటులో ఉంచిందన్నారు. భవిష్యత్తు మొత్తం టెక్నాలజీ పైనే ఆధారపడి ఉందని తప్పకుండా ప్రతి ఒక్కరూ టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఐసి జోనల్ మేనేజర్ ఎం కవిత డిప్యూటీ జోనల్ మేనేజర్ శేషగిరిరావు ఎటిసి ప్రిన్సిపాల్ మహేష్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్,మాజీ ఎంపీపీ నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి లు శేఖర్ యాదవ్, మహేష్, మొరంగపల్లి సురేష్, సీనియర్ నాయకులు రామేశ్వర్, ఎం సురేష్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, రఫీ యోదిన్ ,సలీం ఖాన్, ఈశ్వర్, రమేష్ పవర్, తదితరులు కార్యక్రమంలోపాల్గొన్నారు

## మర్పల్లి ట్రాఫిక్ రూల్స్ వివరిస్తున్న పోలీసు అధికారులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 27( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ వివరిస్తున్న పోలీసు అధికారులు టు వీలర్ డ్రైవింగ్ చేసే వాళ్ళు ఎలిమెంట్ తప్పనిసరి వాడాలని తెలిపారు ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించుకోవాలని తెలిపారు అతివృష్టి కారణంగా వర్షాలు ఎక్కువగా కురిసి రోడ్లు గుంతల మయమై ఉన్నాయి కావున డ్రైవింగ్ చేసేవారు మద్యం సేవించకూడదు సుఖ ప్రయాణం చేయాలని తెలిపారు ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే ఎంతటి వారి కైనా చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని తెలిపారు ట్రాఫిక్ రూల్స్ వివరించుటలో మర్పల్లి పోలీసు అధికారులు పాల్గొన్న టు తెలిపారు

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం), తేదీ: 27-09-2025** శనివారం రోజున కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ సబండ వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు, మాజీ మంత్రి జయంతినీ ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

భారత స్వాతంత్ర పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజం వ్యతిరేక పోరాటంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో, 1969 నాటి తెలంగాణ తొలి దశ, మల్లీ దశ తెలంగాణ విమోచన ఉద్యమాల్లో కీలకపాత్ర వహించి, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి, దివంగత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉమ్మడి కరీంనగర్ బిసి సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ న్యాయవాద వృత్తిని చేపట్టి, ఆనాడు నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి గెలిచేవారని నిజం నిరంకుశ పాలన పై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి తిరుగుబాటు చేసి, నిజం ప్రభు పై బాంబులు విసిరిన ధైర్యశాలి బాపూజీ అని పొలాస నరేందర్ కొనియాడారు.

కొంతకాలం పాటు అజ్ఞాతంలో గడిపాడని, శాసనసభ్యులుగా ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా, పలు శాఖలకు మంత్రిగా పనిచేశారని, తెలంగాణ తొలి దశ ఉద్యమముకై మంత్రి పదవికి రాజీనామా చేశారని, 1952 సంవత్సరంలో తెలంగాణ కోసం ఢిల్లీలో దీక్ష చేపట్టారని, తన ఆస్తులను, తన జీవితాన్ని ధారపోసి కొండంత వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు పొందిన మహానుభావుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని నరేందర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 27 సెప్టెంబర్ 1915 సంవత్సరంలో జన్మించి, ఆయన మరణం వెనుకబడిన కులాలకు తెలంగాణకు తీరనిలోటని పొలాస నరేందర్ పేర్కొన్నారు.

# ఏ క్షణంలోనైనా కూలిపోయే కెనాల్ బ్రిడ్జి

# నాసిరకం పనులతో కృంగిపోయిన బ్రిడ్జి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్, 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ మండలం సంగిపేట, అల్మాయిపేట, సంగుపేట, ఈ రెండు గ్రామాల పంటలకు పంటలకు సంబంధించిన చెరువు, పోతిరెడ్డిపల్లి, శివారులో ఉంది, అయితే సింగూర్ ఎడమ కాలువ ద్వారా, రైతులకు నీరు అందించేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, కాలువలు తీయించి మెయిన్ కాలువ నుండి, వివిధ గ్రామాల చెరువులకు , నీళ్లు నింపేందుకు దానికి అనుబంధగా చిన్నచిన్న కాలువలను తీయించి, వివిధ గ్రామాల చెరువులను నింపుతోంది అయితే ఈ క్రమంలో ఈ కాలువలకు సంబంధించి, రోడ్డు ఇటువైపు నుండి అటుకు వైపు వెళుతున్న మెయిన్ కాల్వకు చిన్న కాలువలకు, ఇంజనిర్లు బ్రిడ్జిలు నిర్మించి, ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువులకు నీళ్లు అందేలా చేశారు, కానీ సంగుపేట ఎక్స్ రోడ్ నుండి పుల్కల్ పోచారం వెళ్లే రోడ్డుకు అడ్డంగా బ్రిడ్జి నిర్మించకుండా నాసిరకంగా పైపులు వేసి వదిలేశారు, ఇప్పుడు పడుతున్న భారీ వర్షాలకు కాలువ నుండి అల్మాయపేట చెరువులోకి వెళ్లే పిల్ల కాలువ మీద ఉన్నటువంటి, పైపులతో వేసినటువంటి బ్రిడ్జి, ఒకపక్క మొత్తం కృంగిపోయి ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదంలో ఉంది, ఈ రోడ్డు పరిస్థితి గుంతల మయంగా ఉంటే గుర్తించని అధికారులు, కనీసం ఈ బ్రిడ్జి మొత్తం కూలిపోక ముందే, అధికారులు వెంటనే స్పందించి దాన్ని పరిశీలించి వెంటనే దానికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయమై ప్రజలు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు....

# ఎకరానికి ప్రభుత్వం25వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి: మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 27( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి /భారీ వర్షాల కారణంగా లిమర్పల్లిమండలం లిరావులపల్లిగ్రామంలో.. దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులను పరిశీలించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్లిగ్రామంలో నీట మునిగిన పత్తి, కంది తదితర పంటలను కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీ పంట నష్టం వాటిల్లింది. గత కొద్ది రోజులుగా జిల్లాలో కురుస్తున్న వాన జిల్లాను అతలాకుతలం చేసింది.



భారీ వర్షాల ప్రభావంతో పంటలు ముంపుకు గురై, ఎందుకు పనికిరాకుండా మారి రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. భారీ వర్షాలు, వరదల వల్ల గ్రామాలలో రవాణా వ్యవస్థ దెబ్బతింది, రోడ్లు ధ్వంసమయ్యాయి. రవాణా స్తంభించిపోయి జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు జలమయం కావడంతో పాటు, వాగులు పొంగిపొర్లడం వల్ల కల్వర్టులు కొట్టుకుపోయి రవాణా మార్గాలు పూర్తిగా నిలిచిపోయాయి. వర్ష తీవ్రతకు చాలా ఇల్లు శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి, కొన్నిచోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భూమికి 7 ఫీట్ల లోపల ఉన్న మిషన్ భగీరథ పైపులు సైతం వరద తీవ్రతకు కొట్టుకుపోయి గ్రామాల్లో మంచి నీరు లేక ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లతో సహా కొట్టుకుపోయాయి, గ్రామాల్లోని ప్రజలు చిమ్మ చీకట్లో భయం భయంగా బతుకుతున్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి లినష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి రూపాయలు 25 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి. లినష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం అందించడంలో జాప్యం చేస్తే ఊరుకునేది లేదు, పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళనలు చేపడతాం. గౌరవ స్పీకర్ వెంటనే నియోజకవర్గంలోని ముంపు గ్రామాల్లో పర్యటించి, పరిస్థితిని సమీక్షించి, రావాణ వ్యవస్థను పునరుద్ధరించడానికి తగిన చర్యలు చేపట్టాలి. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు అందాల్సిన పంట నష్టం జాప్యం లేకుండా అందేలా చూడాలి. విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలి. అని తెలిపారు

# ఎమ్మార్పీఎస్ పుల్కల్ మండల్ అధ్యక్షుడిగా మ్యాతరీ బాల్ రాజ్ కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మరియు వి.ఎస్ .రాజు మాదిగ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మరియు మైసగల్ల బుచ్చందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు పెద్ద గీత సమక్షంలో నాకు ముదిమాణీక్యం గ్రామనికి చెందిన మ్యాతరీ బాల్ రాజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ పుల్కల్ మండల్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా ఇన్చార్జిలకు జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ నాకు ఇచ్చిన బాధ్యతను పూర్తిస్థాయిలో మందకృష్ణ మాదిగ గారికి ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలుపుతున్నాను అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు

# సంగారెడ్డి జిల్లాలో మొత్తం 101 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రొహిబిషన్ / ఎక్సైజ్ కమిషనర్, ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 2025%-%27 మద్యం పాలసీకి సంబంధించి సంగారెడ్డి జిల్లాలో మొత్తం 101 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ / ఎక్సైజ్ అధికారి యస్. నవీన్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు, సంగారెడ్డి స్టేషన్ పరిధిలో 24, పటన్చెరు 35, జహీరాబాద్ 16, నారాయణఖేడ్ 13, అందోల్ 13, మొత్తం 101 మద్యం దుకాణాలలో రెండు ఎస్.టి., 13 ఎస్.సి., 9 గౌడ కులస్తులకు రిజర్వేషన్ కల్పించబడిందని ఆయన వివరించారు. ఈ కేటాయింపులను జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో డ్రా తీయడం ద్వారాకేటాయించడమైని తెలిపారు,దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు జరుగుతుంది,ఆసక్తిగల అభ్యర్థులు సంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ / ఎక్సైజ్ అధికారి కార్యాలయం లేదా నాంపల్లి లోని కమిషనర్ ప్రొహిబిషన్ / ఎక్సైజ్ కార్యాలయంలో పని దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు, ఈ దరఖాస్తులకు అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు పోతిరెడ్డిపల్లి లోని జె.ఎన్.ఆర్. గార్డెన్ / ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా కార్యక్రమం నిర్వహించబడనుంది. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయదలచిన దరఖాస్తుదారులు రూ.3 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ ను " %DISTRICT PROHIBITION & EXCISE OFFICER, SANGAREDDY% "పేరుమీద సమర్పించాల్సి ఉంటుంది. మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డు ప్రతులు తప్పనిసరిగా జతచేయాలి. రిజర్వేషన్ కేటగిరీకి దరఖాస్తు చేసే వారు ప్రభుత్వంచే జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం లేదా స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి యస్. నవీన్ చంద్ర తెలిపారు,మరిన్ని వివరాలకు జిల్లా అధికారి 8712658904, జిల్లా సహాయ అధికారి 8712658907, సంగారెడ్డి సి ఐ 8712658912, పటన్చెరు, సి ఐ 8712658913, జహీరాబాద్ సి ఐ8712658914, నారాయణఖేడ్ సి ఐ 8712658915, అందోల్ సి ఐ 8712658916 , స్టేషన్ల సీఐల ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# భయం గుప్పెట్లో పోచారం గ్రామ నివాసులు

## కంటి నిండా కొనుకు లేకుండా చేస్తున్న సింగూరు ప్రాజెక్టు నీరు

## ఊరి చివరి వరకు వచ్చిన మంజీరా నీరు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 27 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోని పోచారం గ్రామ ప్రజలు, బిక్కు బిక్కు మంటు జీవనం కొనసాగిస్తున్నారు, పోచారం గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న, సింగూరు ప్రాజెక్టుకు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు, ప్రాజెక్టు ఎగువ భాగం నుండి, ప్రాజెక్టులోకి, భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో, ప్రాజెక్ట్ అధికారులు ఒక్కసారిగా 10, గేట్లను, పైకి ఎత్తడంతో,86998, క్యూసెక్కుల నీటిని, ఒక్కసారిగా దిగువకు వదలడంతో, సింగూరు సింగూరు ప్రాజెక్టు సమీపంలో ఉన్న పోచారం, గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లవేస్తున్నారు, ఇప్పటికే గ్రామ సమీపానికి మంజీరా నీరు రావడంతో, ఏ క్షణంలో ఏమి జరుగుతుందో అన్న భయంతో, ఆ గ్రామ ప్రజలు కంటి నిండా నిద్రలేక, నిద్ర ఆహారాలు మానుకొని, రాత్రింబవళ్లు భయం గుప్పెట్లో జీవనం కొనసాగిస్తున్నారు, ఎప్పుడు ఏ క్షణంలో తమ గ్రామంలోకి మీ ఎప్పుడు ఏ క్షణంలో తమ గ్రామంలోకి నిరు ప్రవహిస్తుందోనని, భయంతో కాలం వెళ్లదీస్తున్నారు, మరో పక్క సాగు చేసిన పంటలు పూర్తిగా నీట మునిగి పోవడంతో, పంట సాగు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి, పలు రకాల పంటలు సాగు చేసినప్పటికీ, ఒకపక్క అధిక వర్షాలు కురుస్తుండడంతో, మరోపక్క నుండి సింగూర్ నీరు రావడంతో, తమ పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయని, దీంతో రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నారు, బిజీగా ఇదిలా ఉంటే పోచారం గ్రామాన్ని పుల్కల్ మండల డిప్యూటీ తహసిల్దార్, (ఎంపీ ఓ )పోచారం గ్రామాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒకవేళ నీటి ప్రవాహం ఎక్కువైతే, పోచారం గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని, పోచారం గ్రామస్తులకు ధైర్యం చెప్పారు, అయినా కూడా గ్రామస్తులకు ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయంతో, పోచారం గ్రామ ప్రజలు కంటిమీద కొనుకు లేకుండా నిద్రాహారాలు మాని, బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి, తమ గ్రామాన్ని పునరావాస గ్రామంగా ప్రకటించి, తమకు వేరేచోటకు తరలించి పునరావాసం కల్పించి తమను ఆదుకోవాలని, గ్రామస్తులు వేడుకుంటున్నారు.....

## రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 :** నేటి పోటీ ప్రపంచంలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో సాంకేతికతకు అనుగుణంగా వృత్తి విద్య కోర్సులు అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వై.రమేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మంచిర్యాల, నస్పూర్, జన్నారం, మందమర్రి ప్రాంతాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులోని సీట్లను 100 శాతం అడ్మిషన్లు పూర్తి చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో రోబోట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతిక రంగాలకు సంబంధించి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఈ క్రమంలో రానున్న కాలానికి అనుగుణంగా వృత్తి విద్య కోర్సులను అందించి యువతకు ఉపాధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మ్యాన్ పవర్ పెంపొందించడం జరుగుతుందని, అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఐ.టి.ఐ., డిప్లొమా కోర్సులను అధునాతనంగా అభివృద్ధి చేసి అందించడం జరుగుతుందని,2047 నాటికి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వీస్ సెక్టార్, ప్రోడక్టివిటీ, ఉద్యోగాలు,ఉపాధి దిశగా ఇంజనీరింగ్, టెక్నికల్ సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రజా ప్రయోజనాల కోసం అవసరమైన సేవలు అందించేందుకు అధునాతన సాంకేతికతతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపాదిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సంగారెడ్డి ఎన్జీఓస్ వద్దగల శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ ు నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన మూడు దశల ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు ప్రజా సేవ తపనతో కొనసాగుతూ సమాజంలోని పౌరుల హక్కులను రక్షించడానికి న్యాయవిద్యను లోతుగా అధ్యయనించిన వ్యక్తి అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్,ప్రభు గౌడ్, బి.సి. రాష్ట్ర కన్వీనర్ ,సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పెరి వెంకట హరి హర కిషన్, గౌరవ అధ్యక్షులు గొంట్యాల చందరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కు రాఘవులు, ప్రధాన కార్యదర్శి తాటికొండ అశోక్, కోశాధికారి పోల పుండరీకం, ముఖ్య సలహాదారు యాగ్ని మురళి, కార్యదర్శి సోమ రమేష్, ప్రభు గౌడ్, బి.సి. రాష్ట్ర కన్వీనర్ ,పి. మల్లికార్జున్ పాటిల్, బి.సి. సంఘము జిల్లా అధ్యక్షు గోరుగంటి రమేష్ కుమార్, సంగారెడ్డి జిల్లా బి.సి. సంఘము యువత అధ్యక్షుడు,యస్. రాజేశ్వర్, సంగారెడ్డి జిల్లా బి.సి. సంఘము ప్రధాన కార్యదర్శి, కూన వేణు ,యువజన సంఘాల అధ్యక్షుడు, ప్రభు గౌడ్, వివి ద పద్మశాలి సంఘము నాయకులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గంజి మంజులత, మహిళా ఉపాధ్యక్షురాలు సుదం నిర్మల,సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు గజేంద్రుల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కలివేముల సత్యనారాయణ, పట్టణ కోశాధికారి ఇమ్మడి శ్రీనివాస్. మరియు పద్మసాలి సంఘము టౌన్ ప్రసిడెంట్. శ్రీ. తాటి భగవాన్ దాసి, వర్కింగ్ ప్రసిడెంట్, డాక్టర్ మార్కండేయ గారు, జిల్లా జనరల్ సెక్రేటరీ, శ్రీ. యం. విశ్వనాథము ,, జిల్లా ట్రెజరర్ యస్. ప్రభాకర్ , రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ రాజు గందమల్ల ,టౌన్ యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకట్ గారు, టౌన్ యూత్ జనరల్ సెక్రటరీ,డి. నాగరాజు గారు పద్మశాలి తరపు నాయకులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com